జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి ఆదివారం 7 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


## ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



## డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

- ఢిల్లీలో జరగబోయే చర్చల్లో అమెరికా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్
- 50 శాతం సుంకాలు విధించిన తర్వాత చర్చలు జరగడం ఇది రెండోసారి
- ఈ నెలాఖరు నాటికి వాణిజ్య చర్చలు పూర్తి కావాలని ఇరుదేశాల నిర్ణయం






## ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే

- పైలట్ల నిబంధనలపై వెనక్కి తగ్గలేదు: కేంద్రం
- పైలట్ల కొత్త ఈఊబ నిబంధనలు కొనసాగుతాయన్న కేంద్రం
- ఇండిగో ఏ320 విమానాలకు మాత్రమే తాత్కాలిక వెసులుబాటు
- విమానాల షెడ్యూల్స్ సరిచేసేందుకే ఈ నిర్ణయం అని వివరణ
- 2026 ఫిబ్రవరి 10 వరకు సడలింపులు వర్తింపు అని వెల్లడి

## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది

- బీజేపీకి ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని
- ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నా
- అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం
- స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదాం



**అమరావతి**

పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. బీజేపీకి ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు - మిగతా3లో



## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనంతపురం**

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, - మిగతా3లో



## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి
- ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు వెల్లడి



## త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు

- "మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము
- మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం
- మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం



## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**అమరావతి**

బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల భూమిని కేటాయించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క - మిగతా3లో

## గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ పెంచాలి

- వారి జీవనోపాధి మార్గాలు పెంచాలి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి**

అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలనీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌లతో ఉప ముఖ్యమంత్రి మంగళగిరి క్యాంపు - మిగతా3లో

# గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపో వద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరికీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందిపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పక్కడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లప్పుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.

# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ



**అమలాపురం :** ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద సంక్షోభ ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారిఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ పోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది. నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసిరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు. చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటివ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటివ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నటువంటి హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీస్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు. నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎస్ఎస్‌ఏపీడీ, సిఫ్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని "ఇఛెఖ వైరస్" అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60–80 రోజులకే 10–15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసిరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది. దీనిపై ఇప్పటికే ఫిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. ఈ హేచరీలో సీడ్ కొనుగోలు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి హేచరీలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదుచేసి లైసెన్సులు రద్దు చేయాలి.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా



**ఏలూరు :** వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రొసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయడం చూశారు. చాలా చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యథేచ్చగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్ల పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించి ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డు దారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు..

## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

-మొదటిపేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఏపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %c% ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానెల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ – ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఈఈ ఏ.మల్లేశ, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏడీఈపిస్పి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది

-మొదటిపేజీ తరువాయి

రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పాట్నాలో శ్రీవారి ఆలయం...
## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

-మొదటిపేజీ తరువాయి

రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు. బీహార్ ప్రభుత్వ నిర్ణయం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరదృష్టికి, సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు.

# 2029 ఎన్నికల కోసం వ్యూహారచనలు

**కడప :** జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అది కూడా ఇక్కడ కాదు. పక్క రాష్ట్రంలో ఉండి 2029 ఎన్నికల్లో ఎలా గెలవాలంటూ అనే దానిపై వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లికి వస్తున్నారు. మధ్యలో విదేశీ పర్యటనలతో పాటు వివాహాలు సమయంలో మాత్రం తాడేపల్లి ముఖం చూడటం లేదు. కానీ ఇటీవల మాత్రం తాడేపల్లి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరు బయలుదేరే వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెడుతున్నారు. అందులో వారాంతపు అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాల కంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకే ఎక్కువగా పరిమితం అవుతున్నారు. లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు అంటూ కొన్ని రకాల విమర్శలు అయితే చేస్తున్నారు. కానీ బెంగళూరులోనే ఎక్కువగా గడుపుతుండటం పై సొంత పార్టీ శ్రేణుల్లో కూడా విస్మయం వ్యక్తం అవుతుంది.పార్ట్ టైం నేతలు అంటూ చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేసేవారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయన చేస్తోంది కూడా అదే. 2019 నుంచి 2024 మధ్య చంద్రబాబు తో పాటు పవన్ ఎక్కువగా హైదరాబాదు నుంచి వచ్చేవారు. దానిని గుర్తు చేస్తూ పార్ట్ టైం లీడర్ అంటూ వ్యాఖ్యానించేవారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్ విడిచి పెట్టడం లేదు. అయితే అక్కడ ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు ఆ మధ్యలో ప్రచారం సాగింది. ఎందుకంటే అక్కడ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా. అందుకే అప్పట్లో అలా ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి డీకే శివకుమార్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అందుకే ఇప్పుడు సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.బెంగళూరు యలహంక ప్యాలెస్ కునేషనల్ మీడియా ప్రతినిధులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు పేరు మోసిన మీడియా ఛానల్ ప్రతినిధులు ఎక్కువగా వస్తున్నట్టు బెంగళూరు వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 2019 నుంచి 2024 మధ్య ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి నేషనల్ మీడియాతోనే టచ్ లో ఉండేవారు. ఓ పేరు మోసిన ఛానల్ అయితే ప్యాకేజీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అందుకే 2024 ఎన్నికల వరకు ఎటువంటి సర్వే నేషనల్ మీడియా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఇచ్చేవి. కానీ ఎన్నికల ముంగిట వాటి పరిస్థితి మారింది. ఎందుకంటే ప్రజాభిప్రాయం చెప్పాలి. లేకుంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందుకే వాస్తవ ఫలితాలు అప్పట్లో ఇచ్చాయి నేషనల్ మీడియా సంస్థలు. అయితే ఇప్పుడు అదే నేషనల్ మీడియా సంస్థలు ఎలాహంక ప్యాలెస్ కు క్యూ కడుతుండడంతో.. తప్పకుండా అనుకూల ఫలితాలతో సర్వే లు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ రెండేళ్ల కూటమి పాలనపై ఫలితాలు వెల్లడించినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనితీరు మెరుగుపడిందని చెప్పినా అది యలహంక ప్యాలెస్ ఒప్పందాలేనని స్పష్టమవుతుంది.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి

## -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్.

రాజ్యాంగాన్ని, రాజ్యాంగ లక్ష్యాలను కాపాడుకోవడమే డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని యుటఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బద్వేల్ లోని ఆయన విగ్రహానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ సమాజంలో శతాబ్దాల తరబడి కొనసాగుతున్న అసమానతలను, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశం కృషి చేశారన్నారు. కుల వ్యవస్థ, వివక్ష, అణిచివేతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన ఉద్యమాలు భారతదేశ సామాజిక చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయన్నారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనుభవించాలనేది ఆయన మహోన్నతమైన వాంఛ అని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక నాయకునిగానే కాక ఆర్థికవేత్తగా, చట్టాల నిపునిగా, మానవ హక్కుల పోరాట యోధునిగా బహుర్ముఖ ప్రజ్ఞాశాలిగా రాణించాడన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు.



అంబేద్కర్ తాను రూపొందించిన రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్య, అభివృద్ధి, స్వేచ్ఛ వంటి విలువలను సమాజానికి అందించారన్నారు. మహిళల హక్కులు, కార్మికుల సంక్షేమం, పేదలకు రక్షణ వంటి అనేక ప్రగతిశీల చట్టాలు ఆయన ఆలోచనలకు ప్రతిరూపమేనని పేర్కొన్నారు. శిక్షణ లేకుండా స్వేచ్ఛ లేదని భావించిన అంబేద్కర్ విద్యను సమాజ పురోగతికి మూల స్తంభంగా పేర్కొన్నారన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధికి విద్య మాత్రమే సాధ్యమని విశ్వసించి, అణగారిన వర్గాల వారికి విద్యను అందించేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిచి సమానత్వం, అభివృద్ధితో కూడిన సమాజాన్ని నిర్మించుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా బడుగులు, పీడితులు సమాజంలో సమానత్వ ఫలాలను అందుకుంటున్న తరుణంలో రాజ్యాంగానికి, రాజ్యాంగ లక్ష్యాలకు తూట్లు పొడిచేందుకు పాలకులు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. అందులో భాగంగానే సమీక్ష పేరుతో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ లక్ష్యాలను కుట్రపూరితంగా కాల రాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలన్నా, ఆయనకు నిజమైన నివాళి అర్పించాలన్నా రాజ్యాంగాన్ని, దాని లక్ష్యాలను పరిరక్షించుకునేందుకు కృషి చేయడమే ఏకైక మార్గమన్నారు.

# తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు పటాపంచుల..!!

## పార్టీలు మారని నాయకుడు పటా పంచుల...!!

## పార్టీ కార్యక్రమాలకు దండుగా నిలిచిన నాయకులు..!!


## ప్రజల్లో మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన లీడర్..!!!

**జి.కొండూరు:( డిసెంబర్ 06, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గ పరిది లోని జి.కొండూరు మండలం....జి.కొండూరు గ్రామానికి చెందిన,బీసీ వర్గానికి చెందిన మైలవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పటా పంచుల నరసింహారావు మొదటి నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తూ వస్తున్నారని చెప్పవచ్చు. ఈయన 1982 సంవత్సరం తెలు గుదేశం పార్టీ ఆవిర్భావం నుండి.. నేటి వరకు తెలుగుదే శం పార్టీలోనే కొనసాగుతూ, ఎవరు పార్టీలు మారిన,తాను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. ఆనాటి నుండి నేటి వరకు పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు కార్యక్రమాలను తూచ- తప్పకుండా నాయకులతో కలిసి అన్ని కార్యక్రమాలను దిగ్విజంగా విజయవంతంగా చేస్తూ...నాయకుల మన్నలను పొందుతూ,ప్రజల్లో మాస్ లీడర్ గా మంచి గుర్తింపు పటాపంచుల నరసింహారావు పొందారని అనడంలో అతియోశక్తి కాదు..!!గతంలో పటాపంచుల నరసింహారావు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా...తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని నియోజకవర్గ ప్రజలు బహిరంగంగానే చెబుతూ ఉండటం విశేషం..!!!అలాగే గతంలో పుష్కరాలు నిమిత్తం భక్తులకు భోజనాలను ఏర్పాటు చేసి,ఆ కార్యక్రమాలను విజయవంతం చేశారు.అలాగే మైలవరం ప్రభుత్వ ఆసు పత్రికి డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తరుణంలో.....50 పడగల ఆసుపత్రి కోసం... మార్చురీ కోసం...స్తంభాల కోసం... .అధిక నిధులు మంజూరు చేయించిన ఘనత పటా పంచుల నరసరావుకే దక్కుతుందని చెప్పవచ్చు.ఆనాడు గ్యాస్ బండలు,కుట్టుమిషన్లు పంపిణీ జరిపించి ప్రజానాయకుడిగా పటాపంచుల నరసింహారావు గుర్తింపు పొందారు.అలాగే జి.కొండూరులో నూతనంగా నిర్మించిన శివాలయంలో భక్తులు పాలాభిషేకం చేసుకోవడానికి వీలుగా బయట బాగాన శివలింగాన్ని నెలకొల్పిన నాయకులు పటాపంచుల నరసింహారావు అని చెప్పవచ్చు. గత ప్రభుత్వాలయంలో తారకరామా ఎత్తిపోతల ఉద్యోగస్తులకు సక్రమంగా జీతాలు రాకుండా ఉన్న సమయంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గా పటా పంచుల నరసింహారావు సంబంధిత అధికారులతో మాట్లాడి,చిరుద్యోగులకు జీతాలను ఇప్పించిన ఘనత పటా పంచులదే....!!!!అలాగే తారకరామ కాలువ కు మరమ్మత్తులు చేయించి,కాలువ ద్వారా నీరు సక్రమంగా పారుదల అయ్యేవిధంగా పటా పంచల నరసింహారావు కృషి చేశారు.అలాగే పార్టీ పరంగా పులివాగు నుండి పంట



చెరువులకు పైపులైను ఏర్పాటు కృషి చేశారు.అలాగే బుడమేరు నుండి పంటచెరువుకు పైపులేను ఏర్పాటుకు కృషి చేశారు.అలాగే ఎన్నికల్లో శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గెలుపు కోసం ఎన్నికల్లో నిరంతరం కృషి చేశారు.నేడు మైలవరం నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ....బీసీ వర్గాల సమస్యలపై గళం విప్పుతూ....మంచి ప్రజాభిమానం పొందిన నాయకుడిగా,అన్ని వర్గాల్లో మాస్ లీడర్ గా... పటాపంచుల నరసింహారావు ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, ముందు...ముందు మరికొన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ,మంచి పదవులు రావాలని ఆశిద్దాం.....!!!!

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. అనంతరం స్టోర్ ఎస్ ఎస్ బాలయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం న్యాయం మరియు మానవ హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారు విద్య లేకుండా పురోగతి లేదు అని చెప్పిన ఆయన మాటలు మనకు నేటికి మార్గదర్శకం అన్నారు. అంబేద్కర్ గారి కళ వివక్ష లేని సమాన అవకాశాలు ఉన్న సమాజాన్ని మనం నిర్మించాలని తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి రోజున ఆయన ఆలోచనలకు ప్రేరణగా మనం న్యాయం మరియు సమానత్వం కోసం కృషి చేయాలని మనసారా సంకల్పిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిసి వై ఆర్ కె రెడ్డి, నాగన్న ,ఎంపీ రావు .ఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కడప క్రికెట్ తేజం శ్రీచరణికి రూ.5 లక్షల ఆర్థిక ప్రోత్సాహం



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ప్రపంచ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి, అద్భుత ప్రతిభతో కడప కీర్తిని చాటిన కుమారి నల్లపురెడ్డి శ్రీచరణికి అండగా నిలుస్తూ.. ఆమె భవిష్యత్తు కోసం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగతంగా ప్రకటించిన 5 లక్షల రూపాయలు ప్రోత్సాహక చెక్కును ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ చెక్కును ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి అలాగే కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డెప్పగారి శ్రావణ్ రాజ్ రెడ్డి కలిసి, శ్రీచరణి తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీచరణి సాధించిన విజయాలను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి కడప జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు



**దువ్వూరు, డిసెంబరు 06 ( ప్రజా జ్యోతి )** భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం నాడు దువ్వూరు లో ఘనంగా జరుపుకున్నారు.దువ్వూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయల ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎస్ఐ ధనుంజయుడు పూలమాల వేసి నివాళులర్పించారు.మహాజన అభ్యదయ సమైక్య సొసైటీ చైర్మన్ బి.సి.మాచయ్య ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు తెదేపా నాయకులు,వివిధ సంఘాల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.,

# భారతరత్న బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**డోన్ ప్రజాజ్యోతి** :భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన డోన్ మాల మహానాడు సంఘం. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కురుమెట్ల నారాయణ, పట్టణ అధ్యక్షులు నాగేంద్ర, మండల అధ్యక్షులు సట్టి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ ఎం జాన్సన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం ఓబయ్య, మాల మహానాడు సీనియర్ నాయకులు శ్రీరాములు, భరణి, రమేష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి.



**పోడూరు, డిసెంబర్ 6,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా పోడూరు మండల కార్యాలయం ప్రాంగణంలో శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోడూరు సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు ,తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ,ఎంపీడీవో మంగా కుమారి,ఎంఈఓలు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన కల్పించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరూ ఫలాలను అనుభవిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పోతుమూడి రామచంద్రరావు, పోడూరు మండల మాలమహానాడు గౌరవ అధ్యక్షుడు బుడితి భీమారావు,బహుజన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి గురుప్రసాద్,ఎస్సి కమిటీ అధ్యక్షులు కలిగితి మోహన్ రావు, తపట్ల మోహన్ రావు,పొలుమూరి శ్రీను,గొల్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



**బద్వేల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతిని పురస్కరించుకొని కడప జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండల పరిధిలో గల యానాది కాలనీ లో గ్రామస్తుల సమక్షంలో అంబేద్కర్ గారికి ఘన నివాళి అర్పించి,అడవి బిడ్డలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి చెందితే అదే అంబేద్కర్ గారికి ఘనమైన నివాళి అని,ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని అప్పుడే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అభివృద్ధి చెంది అంబేద్కర్ కలలుగన్న స్వరాజ్యం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో %బాూఖచీ% మండలాధ్యక్షుడు మోటపోతుల యోహాన్, యూత్ ప్రెసిడెంట్ అభిషేక్ , పోరుమామిళ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ చాటకొండు విజయ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు జింకతోటి విజయ్, శ్రీపతి కిషోర్,కళాసాగర్,మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక మైదుకూరు రోడ్డులోని పాండురంగ స్వామి దేవస్థానం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, ఎస్సీ ఎస్టీ స్టేట్ ప్రెసిడెంట్ తలారి పుల్లయ్య,దళిత సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు గాలిపోతుల సుదర్శన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్,కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి,కమాల్ బాషా,కంకర గౌస్,మునీర్,రామాంజనేయులు రెడ్డి,మాజీ కౌన్సిలర్ బాతుబోయిన సుబ్బారావు,ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో 10వతరగతి చదువుతున్న 92 మంది విద్యార్థినిలకు 'నేస్తం సేవా సంస్థ' ఆధ్వర్యంలో కోటయ్యగారి గురు మోహన్ సహాయ సహకారాలతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ ఉపాధ్యాయురాలు సరస్వతి సుభద్రమ్మ, మీ కోసం ఆర్గనైజషన్ పుల్లగూర విష్ణువర్ధన్, కోటయ్యగారి గురుమోహన్, నేస్తం సేవా సంస్థ చైర్మన్ కోగటం కొండారెడ్డి, సభ్యులు ఉపేంద్ర, చెన్నకేశవరెడ్డి, నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఓటర్ల డేటా మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయండి

### బిఎల్ఓల సమావేశంలో - ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శాంతమ్మ



**దువ్వూరు,డిసెంబరు 06 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవనంలో శనివారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ %౦% మైదుకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. శాంతమ్మ బిఎల్ఓ ల సమావేశం నిర్వహించారు. ఈఆర్వో మాట్లాడుతూ ఓటర్ల డేటా మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని,అలాగే కొత్త ఓటు హక్కు కోసం,సవరణ లు కోసం ఆన్లైన్ లో నమోదు చేసుకున్న వారివి కూడ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు,మైదుకూరు తహసీల్దార్లు సంజీవ రెడ్డి,రాజసింహ నరేంద్ర,ఈఓపిఆర్డీ హరికృష్ణ,ఆర్ఐ జాన్సన్ మరియు బిఎల్ఓలు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వినతిపత్రాలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ సూచనలు ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, సమయానుకూలంగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడమే తన బాధ్యత అని మాధవి రెడ్డి తెలిపారు.

## బాపట్లలో అంబేద్కర్ 69వ వర్ధంతి -ఆర్డీవో నివాళులు



**బాపట్ల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ సలీమా, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రతిమకు పుష్పమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూఅంబేద్కర్ జీవిత ప్రయాణం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యావకాశాల కోసం ఆయన చేసిన పోరాటం శాశ్వత చరిత్రగా నిలిచిపోతోంది. రాజ్యాంగంలో ప్రతిఒక్కరికీ సమాన హక్కులు అందేలా చేసిన అంబేద్కర్ చూపిన దారి నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది అని పేర్కొన్నారు. పుష్పాలతో అలంకరించిన విగ్రహం వద్ద అధికారులు నిలబడి పుష్పాంజలి ఘటించారు.


## బాపట్ల పురపాలక సంఘంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**బాపట్ల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్, భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ దూరదృష్టి, తత్వచింతనే నేటి పేదలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయాన్ని అందిస్తోంది. హక్కులతో పాటు బాధ్యతలను నిలబెట్టుకోవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుంది అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.వై. ఆర్. కృష్ణా రెడ్డి, ఇంచార్జి మేనేజర్ అబ్దుల్ జబ్బార్, అసిస్టెంట్ ఇంజనీర్ సి. హెచ్. శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణా, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం.లో కేంద్రంలోనూ రాష్ట్రంలో అంబేద్కర్ గారి రాజ్యాంగంనీ అవమాన పరుస్తూ

### మరోవైపుఅంబేద్కర్ విగ్రహాలకి పూలమాలతో నివాళులర్పించడం మోసపూరితమైన రాజకీయ కుట్ర ది సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ గారు..





**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** దేశానికి దిక్సూచి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ శ్రేణులతో జోహార్లు అర్పిస్తూ ఆయన ఆశలను సాధిస్తామని లాల్ నీల్ జెండాలు కలిసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల ని నినాదాలతో భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి న.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరభద్ర స్వామి,ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, ఎస్ఎంఏ గౌస్,సిపిఐ రూరల్ కార్యదర్శి సహాయ కార్యదర్శి రాము రాయల్,రామాంజనేయులు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి,సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసులు తదితరులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, గొప్ప సంఘ సంస్కర్త, దళిత హక్కు ల నాయకుడు సామాజిక న్యాయం, కుల నిర్మూలన కోసం కృషి చేసి మహిళా కార్మికుల హక్కుల కోసం పోరాడారు.రాజ్యాంగంలో నాడు ఆయన కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ.. ఏనాటికి ప్రజలకు రక్షణగానే నిలుస్తుం టాయి,భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిచి తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు,భావితరా లాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు.నరేంద్ర మోదీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాలేదు,. పార్లమెం టులో అమీషా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయ డం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఉన్న న్యాయవాది చెప్పులతో దాడి చేయడం,గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను సైతం ఖేతారు చేశారు,ఎక్కడ చూసినా దేశంలో మహిళల పైన మైనార్టీ సి పైన క్రైస్తవుల పైన దాడులు మానభంగాలు లాంటివి చేయడం జరిగింది. మొత్తం వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి పాలన సాగించి. చట్టాల ను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పాలన కొనసాగించారు. రాబో యే రోజుల్లో ప్రజలు కూడా రాజ్యాంగం ద్వారానే బుద్ధి చెప్పి సాగనంపుతారని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వై ఆనంద్ ఆధ్వర్యంలో మహాపరి నిర్వాన్ దివస్





**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్లిపాయల. ఆనంద్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహాపరి నిర్వాన్ దివస్ నిర్వహించారు.పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం పూలమాలవేసి వర్ధంతికి గన్ ఇవ్వాలి అర్పించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నియోజకవర్గం అధ్యక్షులు ఎల్లిపాయల ఆనంద్ మాట్లాడుతూ భారత పౌరులకు బాబాసాహెబ్గా భారత రాజ్యాంగ పితామహుడిగా సుపరిచితుడైన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న నిద్రలో ఉన్నప్పుడు తుది శ్వాస విడిచారు. డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను స్మరించుకునేందుకు, ఈ రోజును భారతదేశం అంతటా మహాపరినిర్వాన్ దివస్‌గా పాటిస్తారు.బౌద్ధమతం యొక్క ప్రాథమిక సూత్రాలలో పరిని ర్వాన్ ఒకటి దీని అర్థం 'జీవితకాలంలో మరియు మరణం తర్వాత మోక్షం లేదా స్వేచ్ఛను పొందిన వ్యక్తి'. సంస్కృతంలో, పరినిర్వాన్ అంటే 'మరణం తర్వాత మోక్షం' పొందడం, అంటే మరణం తర్వాత శరీరం నుండి ఆత్మ విముక్తి పొందడం అంటే మోక్షం సాధించడం. అంటరానితనాన్ని నిర్మూలించ డంలో ఆయన చేసిన కృషి మరియు ఔన్నత్యం కారణంగా అంబేద్కర్‌ను బౌద్ధ గురువుగా పరిగణించారు. ఆయన అను చరులు ఆయన బుద్ధుడిలాగే ప్రభావవంత మైనవాడు, స్వచ్ఛ మైనవాడు మరియు ఆశీర్వ దించబడ్డాడని నమ్ముతారు. అందుకే ఆయన వర్ధంతిని మహాపరినిర్వాణ దివస్‌గా పరిగణిస్తారు.ఆయన భౌతిక కాయాన్ని ముంబైలోని దాదర్ చౌపట్టీలో దహనం చేశారు, దీనిని చైత్య భూమి అని పిలు స్తారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్, సంచార జాతుల రాష్ట్ర నాయకులు వై. శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకురాలు పద్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొట్టాల శీన, శశి ,కౌశిక్,ప్రభ, కృష్ణ, రాజు,హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పపెంటలో పశు ఆరోగ్య శిబిరం కే.వి.కే ఆధ్వర్యంలో



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి –** %చింతకొమ్మదిన్నె మండలం ఇప్పపెంట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం (కే.వి.కే) ఊటుకూరు ఆధ్వర్యంలో, రాష్ట్రీయ కెమికల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్సిఎఫ్) సహకారంతో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కే.వి.కే పశు విజ్ఞాన శాస్త్రవేత్త డా. సురేష్ కుమార్ రెడ్డి సమన్వయం చేశారు.ప్రారంభ కార్యక్రమంలో మండల పశువైద్య సంచాలకులు డా. శ్రీధర్ లింగారెడ్డి పాల్గొని, పశువుల ఆరోగ్యంపై రైతుల్లో అవగాహన పెంపు అత్యవసరమని సూచించారు. అనంతరం పశువైద్య అధికారి డా. శివరామి రెడ్డి గ్రామంలోని పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సుమారు 90 పశువులకు చికిత్స, ఖనిజ మిశ్రమాల పంపిణీ, డీ-వార్మింగ్, చర్మవ్యాధుల నిర్ధారణ వంటి సేవలు అందించారు. పాల ఉత్పత్తి తగ్గుదల, పాదవ్యాధులు, జీర్ణ సమస్యలకు తక్షణ చికిత్స చేశారు.పశువుల రిప్రొడక్షన్ మేనేజ్మెంట్ను మెరుగుపరచేందుకు నిపుణుల బృందం కృత్రిమ గర్భధారణ కార్యక్రమం నిర్వహించింది. హీట్ డిటెక్షన్, పోషకాహార నిర్వహణ, ఖనిజాల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు.ఆర్సిఎఫ్ డెప్యూటీ మేనేజర్ రాకేష్ మాట్లాడుతూ పశువుల పోషణలో ఖనిజాల ప్రాముఖ్యత, ఉత్పాదకత పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, సంస్థ చేపడుతున్న సామాజిక బాధ్యత కార్యక్రమాలపై వివరాలు అందించారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం గ్రామీణ పశుపోషకుల ఆదాయ వృద్ధికి కీలకమని, కే.వి.కే తరఫున ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది నరేష్, రఫీతో పాటు రైతులు, మహిళా రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగాడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



**కళ్యాణదుర్గం ఇన్చార్జి మంజునాథ డిసెంబర్ 6:( ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో మెయిన్ స్కూల్ ఆవరణం లో ఉన్నటు వంటి ఆమహనీయుడు అంబేద్కర్ గారి కాశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా.. సర్పంచ్ మారుతిశ్వర రామమూర్తి, కన్వీనర్ హనుమంతరాయుడు మాట్లాడుతూ.... నిజమైన దేశ నిర్మాణం అంటే ప్రజలకు అవకాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడం అని.. వాటిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్ గారిని మానవత్వం, సాధికారత, సామాజిక న్యాయంకు ప్రత్యేకగా భావిస్తూ.. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గౌరవిస్తూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతిబింబించే విధానాలను ఏపీలో అమలు చేశారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరుతో ఏకంగా 206 అడుగుల ఎత్తైన భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం కావడం గమనార్హం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మారుతీశ్వర, రామ్మూర్తి, మండల కన్వీనర్ హనుమంత రాయుడు, మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, ఎస్ఎంసి చైర్మన్, ఎస్, బి, రాఘవేంద్ర,మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజగోపాల్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, వార్డ్ మెంబర్ మంజునాథ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు అనుమేష్, జిల్లా బిటి కార్యదర్శి అలూరు నరేష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్లు లక్ష్మణమూర్తి,ఎన్ నాగేంద్ర,ఎస్సీ సెల్ పంచాయతీ కన్వీనర్ వన్నూరుప్ప,సుబ్బీ, బాబు కార్పెంటర్, వై బి నారాయణస్వామి,బద్రి బాలరాజు, దుర్గన్న, వెంకటంపల్లి హనుమంతరాయుడు,అశోక్, దురుగన్న, మంజునాథ్ రెడ్డి, వైబి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


## నూతన గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు



**డోన్ ప్రజాజ్యోతి :** డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి వారి ఆదేశాల మేరకు పట్టణం లోని 4,5, మరియు7,8 సచివాలయాలకు సంబంధించిన నూతన గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ హరి కిషన్, డోన్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టి.ఈ.రాఘవేంద్ర గౌడ్ , విరంజనేయులు సచివాలయ సిబ్బంది ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళు లర్పిం చిన గుమ్మనూరు నారాయణస్వామి

### ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం:గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి






**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పట్టణం నడిబొడ్డున ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి కూటమి నాయకులు, కార్యకర్తల తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రముఖ భారతీ య న్యాయవాది,ఆర్థిక శాస్త్ర వేత్త,రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి భీంరావ్ రాంజీ అంబేద్కర్ కుల మత భేద వివక్ష లేకుండా భారత దేశంలో ప్రతి పౌరుడు సమాన హక్కులతో జీవించాల ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల, హక్కుల కోసం రాజ్యాంగం లో రచించారు అని,గత ఎంతో కాలం నుండి ఎస్సీ ఎస్టీ సోదరులు గుంతకల్లు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించాలని కోరిన ఫలితం దక్కలేదు కానీ నేడు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చొరవతో మునిసిపల్ కౌన్సిలర్ల సమక్షంలో తీర్మానం తీసుకకు న్నారని వచ్చే బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 రోజు కచ్చితంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తా మని తెలిపారు.అలాగే ఆయన జయంతి రోజున కుల మత ప్రాంత పార్టీ బేధాలు లేకుండా కలిసికట్టుగా ఐక్య తగా ఘనంగా ఆయన జయం తి వేడుకల్లో పాల్గొనాలని కోరుకుంటున్నాను అని అన్నారు. భార తదేశ ప్రజలకు ఆయన జీవితం ఒక స్ఫూర్తి. ప్రతి పౌరుడు ఆయన సిద్ధాం తాలను, రాజ్యాంగాన్ని గౌరవించి నడుచుకోవాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో గుంతకల్ కూటమి ప్రభుత్వ నాయకులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం దేశ అభివృద్ధికి పునాది: కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల కలెక్టరేట్ ఆవరణలోని ఈటీసీ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం భారతదేశం ప్రజాస్వామ్యంగా నిలబడటానికి ఇచ్చిన బలమైన పునాది. ఆయన జీవితం కష్టాలు, పోరాటాలు, సమానత్వం కోసం సాగిన నిరంతర యాత్ర. నేడు పేదలు, బలహీన వర్గాలు రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో ముందుకు సాగుతున్నారు. దీనికి కారణం అంబేద్కర్ చూపిన విజన్" అన్నారు. మరింతగా, ప్రతీ శాఖలో ప్రజా సేవే ప్రధాన లక్ష్యం కావాలి. ఫిర్యాదులు, అభ్యర్ధనలు వచ్చిన వెంటనే స్పందించాలి. ఉద్యోగులు తమ బాధ్యతలను నిర్వర్తించే తీరు సమాజ విశ్వాసాన్ని పెంచుతుంది. అంబేద్కర్ లక్ష్యం ప్రతీ ఒక్కరికీ అవకాశాలు అందించే సమాజం నిర్మాణం, ఆ దిశగా మనందరం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, ఎస్సీ సంక్షేమ అధికారిణి రాజదిబోరా, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ విజయమ్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపద సృష్టి అంటే కాలేజీలు ప్రైవేట్ వారికీ కట్టబెట్టడమా

### వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్
### పిపిపి విధానానికి వ్యతిరేకంగా గుంతకల్లు'లో విద్యార్థులతో సంతకాల ఉద్యమం
### బహుజన విద్యార్థుల అభివృద్ధికి మోకాలడ్డు వేస్తున్న కూటమి ప్రభుత్వం
### -కాలేజీలు కట్టడానికి డబ్బు లేదంటూ వ్యర్థంగా డబ్బుని వృధా చేస్తున్న సర్కార్
### - వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాలతో కూటమి తిరుని ఎండగడుతాం
### - త్వరలో విద్యార్థుల పోరుబాటతో త్వరలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం



**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** సంపద సృష్టి అంటే కాలేజీలు ప్రైవేట్ వారికీ కట్టబెట్టడమా? కాలేజీలు కట్టడానికి డబ్బు లేదంటూ వ్యర్థంగా డబ్బుని వృధా చేస్తున్న కూటమి సర్కార్ అని వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాలతో కూటమి తిరుని ఎండగడుతాం- త్వరలో విద్యార్థుల పోరుబాటతో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం చేయి పడతామని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ అన్నారు.వైస్సార్సీపీ పిలుపు మేరకు వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గుంతకల్లు పట్టణంలో పలు కళాశాలల్లో విద్యార్థుల మద్ద తుతో నిర్వహించడం జరిగిం ది.కార్యక్రమంకి ముఖ్య అతిధిగా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం పిపిపి విధానానికి వ్యతిరే కంగా మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ చేసే నిర్ణయాన్ని రద్దు చేయాలనీ గవర్నర్ కి విద్యార్థులతో సంతకాలు చేపిస్తు విద్యార్థులకి అవగా హన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని,విద్యని వ్యాపారంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాంటి నిర్ణయాని కి వ్యతిరేకంగా విద్యార్థులు మద్దతుగా నిలవాలని విద్యా ర్థులకి వారు పిలుపునిచ్చారు. కూటమి విద్య మీద చేస్తున్న కుట్రలను ట్రిప్పి కొట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనుకకి తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప, గుంతకల్లు పట్టణం ప్రధాన కార్యదర్శి శివ, అంజి,శర్మస్,పవన్ తదితరు లు పాల్గొన్నారు.


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి 69వ వర్ధంతికి నెల్లూరు జిల్లా దివ్యాంగ నాయకుల ఘన నివాళులు




**నెల్లూరు డిసెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు నగరంలోని వి ఆర్ కళాశాల కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కి నెల్లూరు జిల్లా దివ్యాంగ నాయకులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. అణగారిన వర్గాల అభివృద్ధి, ఆశయ సాధన కొరకై అంబేద్కర్ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగుల ఆత్మగౌరవం హక్కుల సాధన కొరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకై రెండు తెలుగు రాష్ట్రాలలో ఉండే దివ్యాంగులు ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వాలను నిలదీసే స్థాయికి ఆత్మ ధైర్యాన్ని నింపిన అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవులు నాగేంద్ర, గూడూరు వెంకట రమణయ్య, ధన్యాసి చిట్టి కుమార్, పోలిచెర్ల కిషోర్, లీలా మోహన్ కందమూరీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కోరిన కోరికలు తీర్చే శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి

### నైవేద్య సేవకి గంట సమర్పించిన నన బాల రామకృష్ణ, నన బాల సుకన్య దంపతులు
### దేవాలయానికి సోలార్ విద్యుత్ పరికరాలు అందించిన బళ్లారి వస్తువులు అన్నపూర్ణ, ఆంజనేయులు దంపతులు





**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలోని శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం నందు శ్రీ సంకల్ప సిద్ది లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తాదులుశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నా రు.కోరిన కోరిక నెరవేరడంతో అనంతపురం ఎస్కేయూ వాస్తవ్యులు ననబాల రామకృష్ణ,నానబాల సుకన్య దంపతులు స్వామి వారి నైవేద్యానికి సేవకాలం గంట సమర్పించారు.మరియు బళ్లారి వాస్తవ్యులు బోయ అన్నపూర్ణ,బోయ ఆంజనేయు లు దేవస్థానానికి విద్యుత్ కాంతి (సోలార్) పరికరాలను ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ కు అందిం చారు. దేవస్థానం అర్చకులు చెన్నకేశవ స్వామి,రాకేష్ స్వామి ఇరువురి దంపతులకు సన్మానం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్యా న్న ప్రసాద వితరణ అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదానం నిరంతరంగా ఈ కార్యక్రమం జరుగుతున్నందు కు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజకు ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. అన్నదానం చేయడం వల్ల కోటీ యజ్ఞాల ఫలితం లభిస్తుంది అని ఈ దైవ పుణ్యకార్యంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా"అనాధ శరణాలయాని కి మన్నేటి సహాయం....!



**ఉదయగిరి డిసెంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్) :** మరోసారి తన మానవత దృక్పథం చాటుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి, దుత్తలూరు లో ఉన్న మదర్ థెరిస్సా అనాధ శరణాలయం నడిపిస్తున్న కంపరాజు విజయమ్మ అనాధ పిల్లలకు ఉండడానికి ఎటువంటి భవనం లేదని తను ఒక భవనాన్ని నిర్మిస్తున్నానని భవనం కోసం కొంత సాయం చేయాల్సిందిగా కోరగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గారికి భవన నిర్మాణం కోసం తన వంతు సహాయంగా 10000/- రూపాయలు అందించారు . అలానే భావన నిర్మాణానికి కావలసిన సామగ్రి ఇటుకలను (40000/-) అందిస్తానని హామీ ఇచ్చారు.

# జమ్మలబండ సమీపానికి కృష్ణా జలాల రాక - ప్రజల్లో హర్షాతిరేకం



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 6:** గుడిబండ :మండల పరిధిలోని జమ్మల బండ గ్రామ సమీ పానికి కృష్ణా నదీ జలాలు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్ష ధ్వా నాలతో స్వాగతం పలికారు. పంటలకు నీటి లభ్యత పెరగనున్నదన్న ఆశతో రైతుల్లో ఆన ందం వెల్లివిరిసింది.ఈ ప్రాజెక్టు విజయవంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజి ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి చేసిన కృషి ప్రస్తావనీయంగా నిలిచింది. వారి సంకల్పంతోనే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు చేరడం సాధ్యమైంది.గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, బుదిపల్లి టిడిపి నాయకులు జయరామప్ప, మంజునాథ్, బిజెపి నాయకుడు జయరాం మాట్లాడుతూ, "ఇది మా గ్రామ చరిత్రలో ఒక మైలురాయి. ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్న నీటి కల నెరవేరింది. కృషి చేసిన ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు.జలాల రాక సందర్భంగా గ్రామంలో పూలతో, హారతులతో స్వాగతం పలికారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రైతులు ఈ నీటి రాకతో తమ పంటల భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆటో డ్రైవర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన బ్రహ్మంగారి మఠం ఎస్.ఐ శివప్రసాద్



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం పి.ఎస్ ఎస్.ఐ శివప్రసాద్ శనివారం పి.ఎస్ సమీపంలోని జెడ్పి స్కూల్ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

1. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి.
2. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి
3. తప్పనిసరిగా ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.
4. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదు.
5. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

నిబంధనలు ఉల్లంఘించిన వారి ఆటోలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ శివప్రసాద్ హెచ్చరించారు.

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు

వేములకొండ వెంకటేశ్వరరావు



**జి.కొండూరు:( డిసెంబర్ 06, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన జి.కొండూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు,స్కూల్ స్థల దాత వేములకొండ వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జి.కొండూరు మండలం పినపాక గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొస్తుందని తల్లిదండ్రులు మీ పిల్లలపై శ్రద్ధ చూపించాలని స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత స్కూల్లో ఉపాధ్యాయులు హోం వర్క్ ఏం ఇచ్చారని , పిల్లలు యొక్క ప్రవర్తన ఎలా ఉందో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని, చదువుతోపాటు ఆటపాటలలో కూడా ముందుండాలని తెలియజేశారు. విద్యా వ్యవస్థలో మార్పులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు బద్రి వెంకట్రావు, గరికపాటి కవిత, వార్డు సభ్యులు సుద్దపల్లి రమేష్ బాబు, గ్రామ పెద్దలు నక్కనబోయిన సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శనీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

- : ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**అనంతపురం, డిసెంబరు 6:(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎస్ఎస్పిడిసిఎల్ పరిధిలోని అనంతపురం సర్కిల్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.
- ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారని, సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన కృషి అభినందనీయమని తెలిపారు. సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్స్ %ు% ఐటి పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్ వి. విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పద్మనాభ పిళ్ళై, రవి శంకర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**ఆళ్లగడ్డ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో స్థానిక ఆళ్లగడ్డ పట్టణంలోని అంబేద్కర్ వర్ధంతి మరియు యాంటీ ఫాసిస్టు డే కార్యక్రమం నిర్వహించబడింది.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్ డి పి ఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ నాయకులు మాట్లాడుతూ, సమానత్వం %-% న్యాయం %-% సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.బాబ్రీ మసీదు కూల్చివేతను రాజ్యాంగ విరుద్ధ చర్యగా ఖండిస్తూ, నిజమైన న్యాయం జరగాల్సిందే అని పేర్కొన్నారు.ఆళ్లగడ్డ అసెంబ్లీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా నాయకులు జాఫర్ ,అసెంబ్లీ అధ్యక్షులు ముక్తార్ , జనరల్ సెక్రెటరీ ఫక్రుద్దీన్ , యూసుఫ్, ముస్లిం జేఏసీ నాయకులు బీరువాల భాషా , మాల మహానాడు నాయకులు ఇమ్మానుయేల్ , తాళ్లపాక వినోద్ కుమార్,రాష్ట్ర ఆధ్వ నంద్యాల జిల్లా ఇంచార్జ్ బక్క వాళ్ళ చంద్రశేఖర్ , మరియు బెలగల ఇమ్మానుయేల్ ,బైక్ మెకానిక్ నూర్ భాషా,హుస్సేన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరం లో డ్రైన్‌లు ఆక్రమణ లాతోనే వర్షాలు వస్తే ప్రజలకు ఇబ్బందులు

**నెల్లూరు డిసెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి):** వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు వాస్తవాలను మరిచిపోతున్నారు నిత్యం రోడ్డు మార్జిన్లు ఆక్రమణలు,డ్రైన్ లు ఆక్రమిస్తున్న పట్టించుకునే వారేరి?

**నగరం ముంపుపై పూర్తి స్థాయిలో విశ్లేషణ**

నెల్లూరు నగరాన్ని ముంపు ముప్పు వెంటాడుతోంది. ఏటికేడు ఆ తీవ్రత పెరుగుతూనే ఉంది. శాశ్వత పరిష్కారం, ప్రత్యామ్నాయ పనులు మాత్రం కాగితాలు దాటడం లేదు. భారీ వర్షాల వేళ హడావుడి చేయడం ఆ తర్వాత మిన్నకుండిపోవడం షరా మామూలైంది. తాజాగా దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు ముఖ్యంగా గురువారం మధ్యాహ్నం గంటన్నరసేపు పడిన వానకు ప్రధాన రోడ్లన్నీ కాలువలను తలపించాయి. ప్రజలు అల్లాడిపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా మేల్కోనకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవు.

**సర్వేలు సరే.. చర్యలేవీ?**

2015లో నగరం భారీ ముంపునకు గురైంది. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరులోనే ఉండి సహాయక చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మంత్రి నారాయణ 15 ప్రత్యేక అధికారుల బృందాలను గుంటూరు నుంచి తీసుకొచ్చారు. వారంతా నగరంలోని 14 పంట కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగిస్తే సరిపోతుందని తేల్చి చెప్పారు. మార్కింగ్తో పాటు రెండు రోజులు జేసీబీలతో హడావుడి చేశారు. తర్వాత ఏమైందో ఏమో ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. తాజాగా రూ.50 కోట్లతో కాలువలు అభివృద్ధి చేస్తామంటూ ఉన్నవాటిని కుదించేస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**కారణాలెన్నో..** ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం, విజయమహల్ గేట్, మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జిల దగ్గర ఏటా నీరు నిలవడం మినీ బైపాస్, ట్రంకు రోడ్డుకు రాకపోకలు నిలిచిపోవడం మామూలైంది. మోటార్లతో తోడేస్తున్నామని అధికారులు చెబుతున్నా.. వర్షం పడినప్పుడే అవి పనిచేయడం లేదనే విమ ర్శలు ఉన్నాయి. పొగతోటలో కాలువలన్నీ ఆక్రమణకు గుంˇయ్యాయి.వరదలు వచ్చినప్పుడు వర్షపునీరు పెన్నానదిలోకి వెళ్లలేక వెనక్కు రావడంతో భగ త్సింగ్ కాలనీ, గాంధీగిరిజన కాలనీ, పొర్లుకట్ట, జయలలిత నగర్, కిసాన్నగర్ తదితరాలు మునుగుతున్నాయి.
వహాబ్బుట దగ్గరున్న పంట కాలువ ఆక్రమణలతో నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. మన్సూర్ నగర్ సమీపంలోనూ ఇదే పరిస్థితి. మురుగునీరంతా ఇళ్లలోకి చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు.ఆమంచర్ల నుంచి దిగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరంతా వైఎస్ఆర్ నగర్, చంద్రబాబునగర్, ఆటోనగర్ మీదుగా వచ్చి చేరుతుంది. విజయవాడ-చెన్నై వెళ్లే జాతీయ రహదారి సమీపంలో అవుట్ఫాల్ సక్రమంగా లేక జాతీయ రహదారుల సంస్థ కార్యాలయం నుంచి అయ్యప్పగుడి వరకు వర్షపు నీరు నిలుస్తోంది.దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. 'నగరంలోని కాలువలపై ఉన్న ఆక్రమణలను గుర్తించి.. తొలగించేందుకు చర్యలు చేపడుతున్నాం. వర్షం పడినప్పుడు రోడ్డుపై నీరు నిలవకుండా ప్రత్యేక కార్యాచరణ చేపడతా'మని అన్నారు.

**రైల్వే అండర్ బ్రిడ్జిలతో..** కొద్దిపాటి వర్షానికే ఇబ్బందులు తలెత్తడానికి ప్రధాన కారణం రైల్వే అండర్ బ్రిడ్జిలే. వాటి స్థానంలో పై వంతెనలు నిర్మించాలని ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. గురువారం మైపాడు రోడ్డు రైల్వేగేట్ దగ్గర నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు నగరంలోకి వెళ్లే వాహనాలు స్తంభించాయి. మినీ బైపాస్ నుంచి నగరంలోకి వచ్చేందుకు దారిలేక అవస్థలు పడుతున్నారు.

# నెల్లూరు నగరం లో పలుచోట్ల పర్యటించిన మంత్రి నారాయణ

## సమిష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం మంత్రి నారాయణ

**డిసెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపయోగకరంగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలించిన మంత్రిమోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశంఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తో కలిసి పర్యటించిన మంత్రి.నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్నటువంటి ప్రజా మరుగుదొడ్లను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డు పనులకు ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని మోడరన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి నారాయణ మీడియా తో మాట్లాడారు. మరుగుదొడ్ల సమస్యతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సురేష్ రెడ్డి తన దృష్టికి తీసుకుని వచ్చారని తెలిపారు. ఆ ప్రాంతాన్ని అధికారులతో వచ్చి పరిశీలించామని మోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆర్టీసీ ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా వీటిని ఉపయోగించుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సందులో రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరినట్లు మంత్రి అన్నారు. కూటమిది ప్రజా ప్రభుత్వమని సమిష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నామని మంత్రి నారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిషన్ నందన్ పాల్గొన్నారు.



# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అనంతపురం, డిసెంబర్ 06 : (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** - ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ % ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు.- ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :**

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.
- ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ు% ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నత కోసం వారి హక్కుల కోసం , అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్:

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ



**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో గుంతకల్ మండలం కసాపురం గ్రామం నందు నిర్మించిన ఆత్మగౌరవ ప్రతీక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే. ఎల్. స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ, భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి, భారతరత్నగా కీర్తించబడు తున్న మహోన్నతమై వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల అభ్యున్నత కోసం వారి హక్కుల కోసం , అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ సమాన త్వం ప్రసాదించి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అంతేకా కుండా, మహిళల కోసం ప్రత్యేకమైన చట్టాలను పొందుపరిచి వారి హక్కుల కోసం,పార్లమెంటులో మహిళ లకు రిజర్వేషన్లకు కృషిచేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఆశయా లకు, అనుగుణంగా,ఆయన మార్గాన్ని అనుసరించి నడవా లని ఆయన చూపిన మార్గం భారతదేశానికి దిక్సూచి అని కొనియాడారు, ట్యూషన్ మాస్టర్ జిలకర సురేంద్ర మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప వ్యక్తుల్లో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన మహోన్నతమైన చదువులు చదివి ప్రజలందరికీ స్వేచ్ఛను భారత రాజ్యాంగంలో పొందుపరిచారని, ఆయనను నాలెడ్జ్ ఆఫ్ సింబల్ అని కూడా పిలుస్తారని ప్రపంచం లోనే అత్యంత మేధాశక్తి కలిగిన వ్యక్తి మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు, గ్రామీణ పౌర సేవ సమాజం అధ్యక్షులు లాల్ రెడ్డి మాట్లా డుతూ, ఎన్నో గ్రంథాలను చదివి వాటిలోని సారాంశాన్ని తీసుకొని ప్రజలకు తన రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని,దృఢ రాజ్యాం గాన్ని అందించారని కొనియా డారు. పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా వి.ఆది నారాయణ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు నియంత పాలన ఉండేదని,చట్టాలు లేనివిగా వ్యవస్థలు ఉండేవని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు రాజ్యాం గాన్ని రచించి, అందులో పార్లమెంటు విధానము శాసనసభ విధానము జ్యూడి షల్ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ ఎలా నడుచుకోవాలని దిశా నిర్దేశం భారత రాజ్యాంగం ద్వారా చూపిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన మనకు చెక్కుచెదరని రాజ్యాంగాన్ని అందించిన, మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఆలోచన విధానము వర్ధిల్లాలి అంటూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలం టూ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ కర్నూలు జిల్లా, అధ్యక్షు లు పారా రాఘవేంద్ర,గుంతకల్ మండల మాజీ అధ్యక్షులు జి. ఆంజనేయులు మాదిగ, గ్రామీణ పౌర సేవ సమాజం అధ్యక్షులు లాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తేజ జానకి రాముడు, శ్రీరాములు మండల ఉపాధ్య క్షులు జయరాం మాదిగ,రమేష్ మాదిగ,విశ్వనాథ్ మాదిగ, కృష్ణ,గుడిసె ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీను కుటుంబాన్ని పరామర్శ.

## ఆర్థిక సాయం అందించిన మన్నేటి...



**ఉదయగిరి డిసెంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్) :** గత నెలలో ఉదయగిరి మంగళగిరి కాలనీకి చెందిన మైదుకూరు శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మన ఫౌండేషన్ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆసుపత్రిలో అయిన ఖర్చు కు సంబంధించి కంప్యూటర్ పత్రాలను సిద్ధం చేస్తే సీఎం సహాయనిధికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

# సాంఘిక దురాచారమైన బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం... చదివే వయసులో పిల్లలను తప్పక చదివించాలి

## – :జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురము, డిసెంబర్ 06: (ప్రజాజ్యోతి ప్రతినిధి):** – భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి.. భారతరత్న మన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అని.. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు.– శనివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయునికి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

– ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం అందరికీ అనుసరణీయం అని, నేడు వారి మహా పరినిర్వాణ దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజల కు వారి హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అం డగా మార్గదర్శకు లయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా తన పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర దేశాలైన యుకె, లండన్ లలో కూడా ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిత్య కృషీవలుడు అని అన్నారు. మన జిల్లాలో ముఖ్యముగా ఎస్సీ ఎస్టీ, ఇతర కమ్యూనిటీలలో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లి చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువుకునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు.– ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సాంఘీక సంక్షేమ శాఖ ఎఎస్డబ్ల్యూఓలు ఎస్. రామునాయక్, శ్రీనివాసులు, రామ్మోహన్ అధికారులు సిబ్బంది, సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంతమాగులూరులో ప్రమాదకర ప్రాంతాల పరిశీలన - జిల్లా ఎస్పీ





**బాపట్ల డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా సంతమాగులూరులో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రధాన రహదారులను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పాత మాగులూరు ఎస్సీ కాలనీ వద్ద, పుట్టవారి పాలెం, కొమ్మలపాడు జంక్షన్‌లలో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్‌లు, రాత్రి వెలుగులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2025లో ఈ పరిధిలో 26 ఫేటల్ యాక్సిడెంట్లు జరిగినట్లు ఎస్పీ తెలిపారు. ప్రమాదాలను తగ్గించేందుకు రాత్రి 1 నుండి ఉదయం 5 గంటల వరకు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగుతున్నట్లు చెప్పారు. వాహనదారులు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, పరిమితికి మించిన వేగం ప్రమాదకరమని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యతో ఎదగండి- విజయంతో వికసించండి:ముప్పిడి నాగేశ్వరరెడ్డి





**రెడ్డిగూడెం /జి.కొండూరు:( డిసెంబర్ 06, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గ పరిధిలోని రెడ్డిగూడెం మండలానికి చెందిన విద్యాదాత, ప్రజా సేవకుడు, ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి శనివారం నారాయణ పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ...విద్యతో ఎదగండి% విజయంతో వికసించండి"అని శక్తివంతమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు.అలాగే పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఇది సాధారణ పరీక్ష కాదని, భవిష్యత్తుకు పునాది వేయడానికి ఈ దశ అత్యంత కీలకమని ఉదహరించారు. ఈ స్టడీ మెటీరియల్‌ను సరిగ్గా వినియోగిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, క్రమశిక్షణ, పట్టుదల, మరియు సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవడం విజయానికి కీలకమన్నారు.పరీక్షలు భయపడాల్సినవి కావు%ొ% సిద్ధం కావాలిమీ కృషి, మీ ఆత్మవిశ్వాసం మీ నిజమైన ఆయుధాలు."అని విద్యార్థులను ఉత్సాహపరిచారు.అలాగే ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని, "విద్య మన చేతిలో ఉన్న భవిష్యత్ నిర్మాణ శక్తి" అని నాగేశ్వరరెడ్డి గుర్తు చేశారు. అవసరమైతే విద్యార్థుల కోసం మరిన్ని విద్యా కార్యక్రమాలు చేపట్టే బాధ్యతను ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్థానికులు,యుటీఎఫ్ టీచర్స్ పాల్గొని నాగేశ్వరరెడ్డి సేవాభావాన్ని ప్రశంసించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం ఆధ్వర్యంలో నివాళులు



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లాలో పలుచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కడప పట్టణం నందు కలెక్టర్ కార్యాలయంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర మాలమహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ అలాగే రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఇమ్మానియేల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం కుల సంఘాలే కాకుండా అధికారులు కూడా పనిచేయాలన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం భారత దేశంలో ఆదర్శమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆయనను కొనియాడే విధంగా నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి జరుపుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగం ద్వారానే మహిళలకు రిజర్వేషన్లు గానీ విద్య గాని ఉద్యోగాలు గాని ఆయన చేసిన త్యాగం తోనే మహిళలకు ఓటు హక్కు పురుషులతో సమానమే అని ఓటు హక్కు కల్పించాలని హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి ఆయన భారతదేశంలో ప్రపంచంలో చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు సి.కె.కుమార్, జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, జిల్లా యువజన అధ్యక్షులు రామారావు, రాష్ట్ర నాయకులు సాత్రి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు పండ్లు వాటర్ బాటిళ్ళు పంపిణీ



**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగం ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని మాలమహానాడు జి చెన్నయ్య వర్గం కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠాది భాస్కర్ తెలిపారు. మాల మహానాడు జి చెన్నయ్య వర్గం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు లోని విద్యార్థి అనాధ ఆశ్రమం నందు, అనాధ పిల్లలకు, పండ్లు వాటర్ బాటిల్లు పెన్నులు, పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహా నాయకుడు బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో రాజ్యాంగం రచించారని వివరించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు భారతీయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, ప్రొద్దుటూరు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సుదర్శన్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు, సిద్ధం సేవ చైర్మన్, మంచా సాయి హాజరయ్యారు.

# విద్యార్థులు ర్యాగింగ్ భూతం జోలికి వెళ్లొద్దు - పులివెందుల అర్బన్ సీఐ






**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ర్యాగింగ్ చేస్తే ఇబ్బందులు తప్పవని అర్బన్ సిఐ సీతారామిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఏపీ సి ఎ ఆర్ ఎల్ క్యాంపస్ లో ఉన్న హార్టికల్చర్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఏవైనా విద్యార్థులకు సమస్యలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలన్నారు. పలు సెక్షన్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా బైక్ నడప వద్దన్నారు.బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మవద్దన్నారు. ఎవరైనా కాల్ చేసి మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తామంటే, పోలీసులను సంప్రదించాలన్నారు. ఇతర విషయాలపై కాకుండా, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. కానిస్టేబుల్ నర్మద శక్తి యాప్, చట్ట విరుద్ధమైన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొంటే ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఉదాహరణలతో పూర్తి అవగాహన కల్పించారు.కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ జీవన, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రమేష్ నాయుడు, సూపరిండెంట్ రామచంద్రారెడ్డి, ఏఎస్ఐ వర్మ, కానిస్టేబుల్ శీను,కాంటాక్ట్ లెక్చరర్స్, ఆప్కాస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శబరిమలకు పయనమైన అయ్యప్ప స్వాములు.



**రుద్రవరం డిసెంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం లో శనివారం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. సుమారు 41 మంది అయ్యప్ప స్వాములు, 41 రోజుల పాటు అత్యంత కఠినమైన మండల దీక్షను పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు ఘనంగా బయలుదేరారు. గత 41 రోజులుగా స్వాములు ప్రతిరోజూ అత్యంత నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. దీక్షా విరమణలో భాగంగా సంప్రదాయబద్ధంగా ఇరుముడి కట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హరిహర సుతుడిని దర్శించుకునేందుకు “స్వామియే శరణం అయ్యప్ప” అనే శరణుఘోషల మధ్య ప్రత్యేక వాహనంలో శబరిమలకు పయనమయ్యారు. ఈ యాత్రలో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని, స్వామివారి కృప అందరిపై ఉండాలని గురుస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమలకు బయలుదేరిన స్వాములను సాగనంపేందుకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చారు.

# గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి 69 వ వర్ధంతి




**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయి మహిళ డిగ్రీ కళాశాల కొరస్పాండెడ్ ప్రభాకర్ చేతుల మీదుగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పిం చడం జరిగింది.ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రోత్సహిస్తారు.అంబేద్కర్ విద్యను ఎంతో ప్రాముఖ్యంగా భావించారు, అందువల్ల విద్యా ర్థులు విద్యలో ముందుకు సాగాలని ప్రేరణ పొందుతారు అని తెలియజేయడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు మంజునాథ్, సాయి, ధరమ్ పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**-మాజీ ఎంపీ తలారి రంగయ్య.**

**డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన రంగయ్య.**

**ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు.**






**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.బీ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):** కళ్యాణదుర్గం పట్టణం నందు మాజీ పార్లమెంట్ సభ్యులు,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా సర్కిల్ నందు వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్నారు.ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు,మాజీ ఎంపీ సమన్వయ కర్త తలారి రంగయ్య ఈ సందర్భంగా డాక్టర్ తలారి రంగయ్య మాట్లాడుతూ .భాం తదేశ ఔన్నత్యాన్ని, ప్రజాసా వ్యామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.ఆయన కేవలం రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా,అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు,అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గంలో పయనించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రంగయ్య ఉద్ఘాటించారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని బాబా సాహెబ్ సేవలను స్మరించుకున్నారు.

# పేదలకు భరోసా.. కడపలో మరో విడత సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మరో విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం 29 మంది లబ్ధిదారులకు రూ. 22,49,916/- విలువైన చెక్కులను మాధవి రెడ్డి స్వయంగా అందజేశారు. కడపలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో మాధవి రెడ్డి ఎప్పుడూ ముందుంటున్నారు. ఇప్పటి వరకు కడప నియోజకవర్గంలో మొత్తం 351 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు రూ. 3.5 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించడం విశేషం. పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యుత్ శాఖలోఅవినీతి తిమింగలం.





**రుద్రవరం డిసెంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆలమూరు గ్రామంలో విద్యుత్ లైన్మెన్ అవినీతి త్రిమింగళముగా మారాడు. విద్యుత్ లైన్మెన్ డ్యూటీని అడ్డుగా పెట్టుకొని గ్రామ ప్రజల నుండి విద్యుత్ త్ బకాయిలు కొత్త మీటర్ల కొరకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు ఎవరైనా చిన్నపాటి రేకుల బంకు నిర్మించుకోవాలన్నా కొత్త ఇల్లు నిర్మించుకునే సమయంలో కాస్తో కూస్తో కరెంట్ అవసరం పడి పక్కింటి వారితో మాట్లాడుకుని విద్యుత్ ఉపయోగించుకున్న ఎడల అది గమనించిన లైన్మెన్ వారి వద్దకు వెళ్లి సదరు ఇంటి యజమానులను బెదిరించి తనకు మామూలు ఇవ్వకపోతే అసలు కరెంటు ఉండదంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఉన్న ఈ గ్రామంలో లైన్మెన్ నివాసం ఉండాలి. కానీ ఇతను ఎక్కడో కాపురం పెట్టి ఉండడంవల్ల రాత్రి సమయంలో గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం కలిగితే ఆరోజు ఆ ఏరియా మొత్తం చీకటిమయం అలాగే మంచినీటి ట్యాంకు ఉన్న ఏరియాలో ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తితే ఆ మరుసటి దినం గ్రామం మొత్తం మీద నీటి సరఫరా నిలిచిపోతుంది. ఇలా ఎంతోమంది ఆ లైన్మెన్ ద్వారా మోసపోయిన బాధ్యతలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక రచ్చబండల వద్ద టీ దుకాణాల దగ్గర పొలాల గట్ల వెంట చర్చించుకుంటూ ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రమా సేవా సమితి అధ్యక్షులు ఆలమూరు గోవిందరెడ్డి చాలా సార్లు విద్యుత్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోగా వారు మాపై అధికారులకు తెలియజేశాము అంటూ అతనిపై చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ పేద ప్రజల నుంచి పట్టి పీడిస్తున్నటువంటి ఇటువంటి అవినీతి తిమ్మెంగలాన్ని పార తోలుట కోసం అతనిపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ కి త్వరలోనే ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు.

# అంకేం ఇందిరా ప్రియదర్శిని...ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి.. స్కీముల పరిశీలన..!





**నందిగామ /జి.కొండూరు:( డిసెంబర్ 06, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంఖ్యం ఇందిరా ప్రియదర్శిని శనివారం నందిగామ నియోజవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి.. నందిగామ నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు మండలం,కొడవటికల్లు,పొక్కునూరు, ఉస్తేపల్లి, కాసరాబాద గ్రామాల్లో ఐడీసీ( ఇరిగేషన్ డెవలపెంట్ కార్పొరేషన్ ) అధికారులు,రైతులతో కలిసి పలు స్కీములు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ కోట వీరబాబు, నీటి సంఘాల చైర్మన్లు, రైతులు, స్థానిక కూటమి నేతలు, అధికారులు ఏపీఎస్ ఐడీసీ ఎండీ తిరుమలరావు, ఎస్ ఈ సుబ్రమణ్యం, నాగార్జున సాగర్ పులిచింతల, ఎస్ సి.మొహిద్దిన్, కృష్ణా డెల్టా ఈఈ రవి , ఏపీఎస్ ఐడీసీ ఈఈ చెన్నయ్య రెడ్డి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్69 వర్ధంతి.



**పోడూరు, డిసెంబర్6,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** ఏ.ఎస్.ఎన్.ఎం గవర్నమెంట్ కాలేజ్ (స్వయం ప్రతిపత్తి), పాలకొల్లు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ %-% వన్, టూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అధ్యాపకులు ఆధాపకేతర సిబ్బంది డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు .అనంతరం జరిగిన కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ టి. కృష్ణ అధ్యక్షత వహించి డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సమాజ సమానత్వం, విద్య, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు యువతకు ప్రేరణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి , అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి, చరిత్ర అధ్యాపకులు కే పార్థసారథి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు డి మన్మధరావు, పి జోష్ణశ్రీ ,డి హెప్సి రాణి, ఎం శిరీష, ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ వర్ధంతి.

### ప్రతి విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా ఒక చెట్టు నాటడం మా పాఠశాల ప్రత్యేకత..ఉపాధ్యాయులు బొమ్మయ్య.

**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కుందిర్పి మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో భారతరత్న డాక్టర్.బి.అర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు అంబేద్కర్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు,సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మయ్య,మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మన దేశానికి రాజ్యాంగాన్ని రచించి.దేశ ప్రజలకు స్వేచ్ఛ,సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించారని తెలియజేశారు.అంబేద్కర్ కటిక పేదరికంలో ఉన్నా బాగా చదువుకుని ప్రపంచ మేధావి అయ్యారని,ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని పిల్లలందరూ బాగా చదువుకోవాలని,ఉన్నత స్థాయిలో ఎదగాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్,లోకేష్,రాజా మరియు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు శ్రీనివాసులు,విద్యార్థుల తల్లిదండ్రులు రామాంజినేయులు ,ఇస్మాయిలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా నేడు పాఠశాలలోని మూడవ తరగతి విద్యార్థి రవీంద్ర పుట్టినరోజు సందర్భంగా విద్యార్థి రవీంద్ర,తండ్రి రామాంజి తో పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటించారు .పాఠశాలలోని ప్రతి విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా వారి పుట్టినరోజుకి గుర్తుగా మొక్కలు నాటిస్తామని,దీని వల్ల పిల్లల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించవచ్చునని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ జిల్లా కార్యదర్శి బొమ్మయ్య వివరించారు.'





# హోమ్ గార్డుల సేవలు అభినందనీయం





### హోమ్ గార్డుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

### హోమ్ గార్డుల 63 వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కొనియాడారు. డిసెంబర్ 6 శుక్రవారం 63 వ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించిన వేడుకలకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల పెరేడ్ ను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ వ్యవస్థ పోలీస్ బలగాలకు సహాయకారిగా, ఒక బలం లా ఆవిర్భవించిందని, అనంతర కాలంలో పోలీస్ వ్యవస్థలో భాగమయ్యారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్, నేర దర్యాప్తు, కంప్యూటర్ విధుల్లో, ఎక్కడైతే అవసరముందో అన్ని చోట్లా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హోమ్ గార్డ్స్ వల్ల పోలీస్ వ్యవస్థకు మరింత బలం వచ్చిందన్నారు. హోమ్ గార్డ్స్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సమస్యలేమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించే ందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. హోమ్ గార్డ్స్ వ్యవస్థ ఆవిరావే నేపధ్యాన్ని వివరిం చారు. తొలుత టెరిటోరియల్ ఆర్మీ అని పిలువబడుతూ ఆర్మీ కి సహాయంగా ఏర్పాటు చేసారని, వీరు సైనికులకు సహాయంగా ఉండేవారన్నారు. దేశ సైన్యానికి సహాయంగా ఉన్నట్లే దేశ ఆంతరంగిక భద్రతకు పోలీసులకు సాయంగా ఉండేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎలాంటి పారితోషికం లేకుండా చేరిన వారితో ట్రాఫిక్ విభాగంలో మొదటిసారిగా సేవలను వినియోగించుకోవడం జరిగిందన్నారు. నిబద్ధత, అంకిత భావం చూసిన తర్వాత 1946 సం. లో బొంబాయి రాష్ట్రంలో హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ ఉదవేంచిందన్నారు. అప్పటి ప్రధానమంత్రి అయిన స్వర్గీయ మొరార్జీ దేశాయ్ చేత మహారాష్ట్ర లో సివిల్ గార్డ్స్ పేరుతో 1963 సం.లో ప్రారంభమైందని వివరించారు. జిల్లాలోని హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ లో 599 మంది జనరల్ డ్యూటీ హోమ్ గార్డులుగా, 98 మంది ఆన్ పేమెంట్ డ్యూటీ హోమ్ గార్డులుగా విధుల్లో ఉన్నారన్నారు. సివిల్, ఎ.ఆర్ పోలీసులతో సమానంగా హోమ్ గార్డ్స్ పోలీస్ శాఖకు, పోలీసు శాఖతో పాటు అగ్నిమాపక, ఆర్.టి.ఓ, విజిలెన్స్ ఎనోర్స్మెంట్, జైళ్ల శాఖ, టి.టి.డి విజిలెన్స్ తదితర వాటిలో కీలక విధులు నిర్వర్తిస్తూ ఆయా శాఖలకు వెన్నెముకగా నిలిచారని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఒకప్పుడు వాలంటరీ ఆర్గనైజేషన్ గా ప్రారంభమై ప్రస్తుతం హోమ్ గార్డ్స్ సేవలందించని విభాగం లేదంటే అతిశయోక్తి లేదన్నారు. సి.ఎం బందోబస్తు విధుల్లో, తిరుమల, శ్రీశైలం, ఇతర సందరాల్లో క్రమశిక్షణతో, అంకితభావంతో బందోబస్తు విధులను సమర్ధవంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం అభినందనీయ మన్నారు. ఏ విధులు అప్పగించిన చాలా చక్కగా చేస్తున్నారన్నారు. హోమ్ గార్డ్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు ఎస్.పి (అడ్మిన్) సూచించారు. పిల్లలను బాగా చదివించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చూడాలన్నారు. ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం ద్వారా హోమ్ గార్డుల ప్రాధాన్యతను, పోలీసు శాఖ కు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ' హోమ్ గార్డ్స్ రైజింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోందన్నారు. పోలీసులకు ప్రజలకు మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన హోమ్ గార్డులకు, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేశారు. పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ. 4,12,510 ఆర్థిక సాయం చెక్కు అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.నవంబర్ నెలలో పదవీ విరమణ పొందిన హోమ్ గార్డ్ (హెచ్ జి 89) ఎన్.వెంకట సుబ్బయ్య కు జిల్లాలోని హోమ్ గార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు వేతనాన్ని అందచేశారు. మొత్తం రూ. రూ. 4,12,510 చెక్కును జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వెంకట సుబ్బయ్య కు అందచేశారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత జిల్లా ఎస్పీ హోంగార్డుల పరేడ్ ను జండా ఊపి ప్రారంభించారు. వారి చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికార యంత్రాంగం పాల్గొన్నది.

# నేటి సమాజంలో విద్య ఎంతో అవసరం.

### విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. సర్పంచ్, ఉప సర్పంచ్.

**పోడూరు, డిసెంబర్ 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని పోడూరు గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల సువర?రాజు ఉపసర్పంచ్ జయరామక ృష? అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు కొత్తపేట మండల ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్స్ కమిటీ సమావేశంలో శుక్రవారం పండగ వాతావరణం లో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథి గా వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో నేడు విలువలతో కూడిన నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థులు మంచి పౌరులుగా మెలగడంతోపాటు విచక్షణజ్ఞానం పెంపొందుతుందని అటువంటి విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తుందనన్నారు. విద్య ద్వారానే మంచి, చెడు తెలుస్తుందన్నారు. ప్రధానంగా విద్యను ఏ ఒక్కరు దొంగలించేది కాదని, దీనికి ఎంత ఖర్చు పెడితే అంతా ఎక్కువ పెరుగుతుంది అన్నారు. అటువంటి విద్యను అందరికీ అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువ చ్చారన్నారు.పాఠశాల కమిటీ చైర్మన్ భూషణం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపట్ల శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్నం భోజనం పిల్లకు అందించే క్రమంలో వంట నిర్వాహకులు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు బొంతు కాశీ, కొత్తపేట సంఘస్తులు కె వెంకటేశ్వర్లు, గంటా గిరిబాబు, ప్రధానోపాధ్యాయులు కేతా నాగరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నేడు చంద్రమౌళీశ్వర స్వామికి ఘనంగా పంచామృత అభిషేకం

### – ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాధ ఆచార్యులు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ లలితా పరాభట్టారిక శ్రీ వారాహి అమ్మవారి సహిత శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో నేడు ఆదివారం నాడు ప్రత్యేక పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు తెలిపారు.ఆదివారం ఉదయం 5-30 గంటల నుండి చంద్రమౌళీశ్వర స్వామికి మార్గశిర మాస శుక్లపక్ష ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆ పరమేశ్వరునకు ప్రత్యేక పంచామృతాభిషేకములు నిర్వహించనున్నామన్నారు. మార్గశిర మాసంలో శుక్లపక్షంలో వచ్చేటువంటి ఆరుద్ర నక్షత్రం రోజు కావడంతో పరమేశ్వరుడు శివలింగ రూపంలో ఆవిర్భవించినటువంటి అత్యంత పవిత్రమైన రోజు కాబట్టి ప్రాతః కాలము నుండి స్వామివారికి యధాశక్తిగా నిర్వహించే అభిషేకాధి కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నేడు అన్నెపు శశిధర్ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్యశిబిరం



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్: :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు లో గల పోలీసు స్టేషన్ సమీపంలో కొత్తగా ఏర్పాటైన డాక్టర్ అన్నెపు శశిధర్ ఆస్పత్రిలో నేడు ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయనున్నారని డాక్టర్ శశిధర్ తెలిపారు. ఈ శిబిరంలో ఓ.పి ని ఉచితంగా చూడడంతో పాటు వివిధ వ్యాధులకు ఉచితంగా రక్త పరీక్షలు చేయడంతో పాటు ,మందులను ఉచితంగా అందజేయనున్నారు. వీటితో పాటు రూ 2500 విలువ చేసే ఎముకల సాంద్రత,రూ 700 విలువ చేసే థైరాయిడ్ పరీక్షలను ఉచితంగా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ కోరారు.తన తాత దివంగత కూన జగన్నాథం మాస్టారి సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**గొల్లపూడి/జి.కొండూరు:( డిసెంబర్ 06, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వర రావు):** మైలవరం నియోజవర్గం శాసనసభ్యులుగొల్లపూడిలోని కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం పలువురు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ... భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నామని,నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారు తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం అన్నారు. అలాగే అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందాం అని... రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలనూ పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి. పామిడి.






**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఆయన చేసిన త్యాగం దళితుల హక్కుల కోసం కుల నిర్మూలన సామాజిక న్యాయం కోసం హాలో పెరగని పోరాటం చేశాడు దళితులు విద్యలోనూ ఉద్యోగంలోనూ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి %ు%చెందాలని పోరాటం చేశాడుడిసెంబర్ 6 1956 ఆయన మరణించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మునగాల నల్లప్ప మాదిగ మండల అధ్యక్షుడు ఎద్దులపల్లి శివన్న మాదిగ ఇన్చార్జ్ సీనియర్ నాయకుడు మండల జయరాముడు ఎం వెంకటేష్ సీనియర్ నాయకులు రామాంజనేయులు అనీలు దస్తగిరి తదితరులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది...

# పలు గ్రామ సచివాలయాలను సందర్శించిన డిప్యూటీ ఎంపిడిఓ

- పలు రికార్డుల పరిశీలన
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో చేరవేయాలి
- సచివాలయ సిబ్బంది విధి నిర్వాహణలో అలసత్వం వహించరాదు
- డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో అందించాలని డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న,గ్రామ వార్డు సచివాలయ అధికారి దుంపల అప్పన్న తెలిపారు. పొందూరు మండలం తండ్యాం, మల్కాం గ్రామ సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు. బయోమెట్రిక్ విధానాన్ని పాటించాలని , విధి నిర్వాహణలో అలసత్వం వహించరాదని తెలిపారు. ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న పలు సర్వేలను క్షేత్రస్థాయి లో నిర్వహించిన నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# బహుజన భాస్కరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




బి.ఎస్.పి జిల్లా ఇన్చార్జ్ బైనేని శ్రీనివాసరాజు

**గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** బహుజన భాస్కరుడు డా.బీఆర్ అంబేద్కర్ అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి బైనేని శ్రీనివాస్ రాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బిఎస్పి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మరియు మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం శ్రీనివాసరాజు మాట్లాడుతూ సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. ఆంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు యం. జామిని, పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష?, పట్టణ ఇంచార్జ్ యల్. సి. హెచ్. సుధాకర్,పట్టణ ఉపాధ్యక్షురా లు సాజిదా బేగం, నియోజక వర్గం మహిళా కన్వీనర్ బి. నాగవేణి,పట్టణ ప్రధాన కార్యదర్శి యస్.పరశురామ్, పట్టణ కోశాధికారి వై. ఎర్రి స్వామి,సీనియర్ నాయకులు కురువ మల్లికార్జున, నెలగొండ బోయ రామచంద్రప్ప, సాదిక్, జయమ్మ, టి. యం. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్

కప్పట్రాళ్ల బుజ్జమ్మ

దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు



**తుగ్గలి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) :** పత్తికొండ నియోజకవర్గం రాతన గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రాతన గ్రామంలోజరిగింది ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందమూరి మోహన్ కృష? , నందమూరి మోహన రూప విచ్చేసి విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు విగ్రహ ఆవిష్కరణపాలకుర్తి తిక్క రెడ్డి , పత్తికొండ ఎమ్మెల్యే కె. యి.శ్యాం బాబు , ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మీనాక్షి నాయుడు , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి , మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి , ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గార్లతో కలిసి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ప్రజలు నందమూరి కుటుంబ అభిమానులు తెలుగు దేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# రాతనలో నందమూరి తారక రామారావు విగ్రహం ఆవిష్కరణ

నందమూరి మోహన్ కృష?,

నందమూరి రూప

పత్తికొండ నియోజకవర్గం

శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్



**తుగ్గలి డిసెంబర్ 6( ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు పి మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి ఎన్టీఆర్ విగ్రహన్ని పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్, నందమూరి మోహన్ క ృష?, నందమూరి రూప, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని నందమూరి మోహన్ క ృష?, నందమూరి రూప మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత అన్నారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, ఆలూరు ఇంచార్జ్ వైకుంఠ జ్యోతి, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, హౌసింగ్ డైరెక్టర్ రామక ృష?, తదితర నాయకులు టిడిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# కుందిర్పి మండలంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు.




**కళ్యాణదుర్గం : ( డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భాన్నే పురస్కరించుకొని కుందుర్పి మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మెయిన్ స్కూల్ ఆవరణంలో ఉన్నటువంటి ఆ మహనీయుడు అంబేద్కర్ గారి కాశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మారుతిశ్వరి రామమూర్తి,కన్వీనర్ హనుమంతరాయుడు మాట్లాడుతూ, నిజమైన దేశ నిర్మాణం అంటే ప్రజలకు అవకాశాలు,హక్కులు,గౌరవం ఇవ్వడం అని వాటిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు.బిఆర్ అంబేద్కర్ గారిని మానవత్వం,సాధికారత,సామాజిక న్యాయంకు ప్రత్యేకగా భావిస్తూ, వైయస్సార్సీపి ప్రభుత్వ హాయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గౌరవిస్తూ అంబేద్కర్ సూర్తేని ప్రతిబింబించే విధానాలను ఏపీలో అమలు చేశారు.విజయవాడ స్వరాజ్ మైదానంలో స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరుతో ఏకంగా 206 అడుగుల ఎత్తైన భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం కావడం గమనార్హం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజగోపాల్,తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి,వార్డ్ మెంబర్ మంజునాథ,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు అనుమేష్,జిల్లా ఐటీ కార్యదర్శి ఆలూరు నరేష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్లు లక్ష్మణమూర్తి,ఎన్ నాగేంద్ర,ఎస్సీ సెల్ పంచాయతీ కన్వీనర్ వన్నూరుప్ప,సుబ్రీ,బాబు కార్పెంటర్,వై బి నారాయణస్వామి,బద్రి బాలరాజు,దుర్గన్న,వెంకటంపల్లి హనుమంతరాయుడు,అశోక్,దురుగన్న,మంజునాథ్ రెడ్డి,వైబి రామాంజనేయులు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబు పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.

నిన్న తెలుసుకున్నారూ నేడు పరిష్కరించారు.

24 గంటలు గడవకముందే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే.




APPENDIX
OFFICE OF THE TAHSILDAR , KUNDURPI
Anantapuramu Dist.
P.C. Dis 343 /2025
POSSESSION CERTIFICATE
Sri/Smt/Kum Yallamma Age 40 years
Years. Son / Daughter / Wife of Adinarayana resident of Besthampalli Village of Kundurpi Mandal
Anantapur District is in possession of House site mentioned in the schedule below.
This is confirmed based on the public enquiry conducted on 05-12-2025 in the Besthampalli Village.
Caste Vadde Sub Caste and he or anybody of his/her family members are not having any pucca house in the village. Based on the public Enquiry. It is certified that Sri/ Smt. /Kum Yallamma w/o Adinarayana is in possession of the house - site for more than 12 Years.
SCHEDULE

| Village | Survey No. | Extent | Boundaries & Dimensions | | Any other Identification |
|---|---|---|---|---|---|
| Thumukunta H/o Besthampalli | 57-9 | 0-01½ | North | Rastha | |
| | | | East | Rastha | |
| | | | South | Empty Place | |
| | | | West | Kamakshi Place | |

The certificate is issued subject to the following conditions.

**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందిర్పి మండల కేంద్రంలోని నిన్నటి రోజున సురేంద్రబాబు గారు మెగా పేరెంట్స్ మీటింగ్ కు హాజరయ్యి కార్యక్రమం ముగించుకుని వెళ్తున్న సమయంలో,ఆ జూనియర్ కళాశాలలోనే చదువుతున్న విద్యార్థి అంజలి ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి తన సమస్య వివరించడం జరిగినది.అంజలి తండ్రి పేరు ఆది నారాయణ తల్లి పేరు ఎల్లమ్మ వారికి ఇల్లు లేదు ఇంటి పట్టా లేదని మాకు ఎలాగైనా పట్టా ఇప్పించండి సార్ అని అడిగిన వెంటనే ఎమ్మార్వో ను పిలిచి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మార్వో కి తెలియజేయగా,ఈరోజు కుందుర్పి బెస్తరపల్లి గ్రామం చెందిన అంజలి వారి తల్లిదండ్రులను పిలిచి తహసీల్దార్ కార్యాలయం వద్ద స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఎమ్మార్వో గారి చేతులు మీదుగా పట్టా అందజేయడం జరిగినది. ఇది గమనించిన వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేకంగా అంజలి కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన డిహెచ్పిఎస్ నాయకులు




**పత్తికొండ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) :** పత్తికొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎన్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య గారు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆరు గురు దాసు గారు వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఏ శేఖర్ గారు ముందుగా అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ మధ్యనే ఆపరేషన్ పేరుతో బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో భారత పౌరులు ఆదివాసీలు అయినటువంటి మావోయిస్టుల అగ్ర నాయకులు హెడ్మాను మరికొంతమంది మావోయిస్టులపై ఎన్కౌంటర్ చేయడము ఇది దుర్మార్గపు చర్య అని మనిషికి మనిషి స్వేఛ్ఛతో జీవించే హక్కు ప్రతి ఒక్క పౌరునికి ఉందని వారి హక్కులను హరించే విధంగా నేడు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేక అలాగే రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ఎస్సీలు బీసీలు మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగన్న మండల కార్యదర్శి యు కారుమంచి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా సాహెబ్ జిల్లా సమితి పెద్ద వీరన్న కారన్న నెట్టకంటయ్య సహాయ కార్యదర్శి కాశి వెంకట్రామిరెడ్డి ఎం ఖాన్ రవి సిద్దు రాజప్ప పరశురాముడు మహిళా నాయకురాలు రామాంజనమ్మ మాధవి లతోపాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):** తుగ్గలి మండలం రాతన గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ సీఎం నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. సభను ఉద్దేశించి బీవీ మాట్లాడుతూ.. గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలోనే ఎమ్మిగనూరులోనూ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.

# ఎమ్మిగనూరు: 'కారుణ్య నియామకాలకు ఆమోదం:ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చొరవతో 13మంది ఔట్ సోర్సింగ్ పీహెచ్ వర్కర్ల కుటుంబాల కారుణ్య నియామకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ను ఎమ్మెల్యే ఆయా కుటుంబాలతో కలిసి మీడియా ముందు ప్రదర్శించారు. ఎమ్మెల్యే అవిశ్రాంత కృషిపట్ల బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు. జీవితాంతం ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు.

# విలువలతో పనిచేసే నాయకత్వానికి పప్పల రామారావు మాస్టారు దిక్సూచి

## - ఏపీ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ రావు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**విలువలతో పనిచేసే నాయకత్వానికి పప్పల రామారావు మాస్టారు దిక్సూచి వంటి వారని ఏపీ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ రావు అన్నారు. ఇటీవల పప్పల రామారావు మాస్టారు స్వర్గస్తులైన కారణంగా పొందూరు మండలం తోలాపి గ్రామంలో వారు స్వగృహం నందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొందూరు మండల శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ.టి.ఎఫ్ మండల శాఖ. సభ్యులు పాల్గొని మాస్టారు కు నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మజ్జి మదన్మోహన్ రావు మాట్లాడుతూ ఆనాటి సింగరాజు రామక ృష?య్య ను తోలాపి గ్రామానికి రప్పించి సంఘ చీలికల సమయంలో రాష్ట్ర మహాసభలు ఏర్పాటు చేసి ముందుకు నడిపించిన కార్యకర్తల్లో ప్రముడు పప్పల రామారావు మాస్టారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మొగదాల రమణారావు ,దుంపల శ్రీనివాసరావు, పొన్నాడ తేజేశ్వంరావు ,మండల పూర్వ ప్రధాన కార్యదర్శిలు పేడాడ లక్ష్మణరావు ,పప్పల తిరుమలరావు, జిల్లా కార్యదర్శిలు కోరుకొండ విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్దుంపల శ్యామల రావు , రిటైర్డ్ ఆర్ ఐ ఓ పిఎస్ నాగరాజు , ప్రజాసాహితి పత్రిక సంపాదకులు బొడ్డేపల్లి సూర్యనారాయణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ లోలుగు వెంకటేష్ ,దుంపల రంగారావు ,దుంపల నూకరాజు, దుంపల గోవిందరావు మాస్టారు, కుటుంబ సభ్యులు సనపల ఉపేంద్ర పి ఆర్ టి యు తదితరులు పాల్గొన్నారు




# మహిళల భద్రత-పోలీస్ శాఖ అగ్ర ప్రాధాన్యం

## ప్రొద్దుటూరు డిఎస్పీ పి.భావన

**డిసెంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మహిళల భద్రతను అత్యంత ప్రాముఖ్యతగా పరిగణించిన జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు గౌతమి ఇంజినీరింగ్ కాలేజ్, పెద్ద శెట్టిపల్లి లో మహిళా రక్షణ, శక్తి యాప్, సైబర్ భద్రత, అత్యవసర సేవలు వంటి కీలక అంశాలపై విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎస్డిపిఓ ప్రొద్దుటూరు పి. భావన అధ్యక్షత వహిస్తూ “మహిళలు సంక్షోభంలో చిక్కుకునే ప్రతిసారీ పోలీస్ శాఖ వారి పక్కనే నిలబడే శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా ‘శక్తి యాప్’ మరియు 112 అత్యవసర సేవలు పనిచేస్తున్నాయి.” అని స్పష్టం చేశారు. ఎస్ ఓ ఎస్ నొక్కిన క్షణంలోనే నియంత్రణ గదికి అలర్ట్ చేరి, 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరేలా సదుపాయం కఠినంగా అమలులో ఉందని తెలిపారు. హెల్ప్లైన్లే మహిళల రక్షణ ఆయుధాలు ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణ్100/112, 1091, 181, 1930 వంటి కీలక హెల్ప్లైన్ నంబర్లు ప్రతి మహిళ చేతిలో ఉండాల్సిన రక్షణ ఆయుధాలు అని తెలిపి,గతం లో లవ్ అనే వల లో చిక్కి అమ్మాయిలు వారి జీవితాలు నాశనం చేసుకున్నారు. కొంత మంది అమ్మాయిలు ప్రాణాలే కోల్పోయా రని గతం లో జరిగిన కొన్ని సంఘటనలు ప్రస్తావించారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించే పద్ధతులు, స్వీయ రక్షణ టెక్నిక్స్ గురించి పటిష‘ంగా వివరించారు. సైబర్ భద్రత ు అప్రమత్తతే రక్షణ. మహిళలను లక్ష్యంగా చేసుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, యూపీఐ / ఓటిపి ఫ్రాడ్స్, సోషల్ మీడియా వేధింపులు గురించి ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై బి. అరుణ్ రెడ్డి తెలిపారు. “డిజిటల్ ప్రపంచంలో ప్రతి క్లిక్ ముందు ఆలోచన ు అప్రమత్తతే మీ రక్షణ” అని విద్యార్థినులకు స్పష్టం చేశారు. శక్తి యాప్ ు మీ చేతిలోనే పోలీస్ రక్షణ. అధికారులంతా విద్యార్థినులకు శక్తివంతమైన సందేశం ఇచ్చారు. “శక్తి “ యాప్ మీ చేతిలో ఉండటం అంటే%%% పోలీస్ రక్షణ మీ వెంట నడుస్తూనే వుంటాం !” అని డిఎస్పీ భావన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ రామసుబ్బమ్మ, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.




# డిమాండ్ల సాధనకై ఉద్యమిస్తాం.



ఏఐటీయూసీ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పీడీ కార్యాలయంలో మెమొరండం ఇస్తున్న అంగన్వాడి నాయకులు

**చాగలమర్రి , డిసెంబర్06(ప్రజా జ్యోతి న్యూస్ ) :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించక పోతే దశల వారి ఉద్యమాలు చేపడతామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, చంద్రకళ, జనరల్ సెక్రటరీ జులేఖ, జిల్లా సెక్రటరీ సుంకయ్య, సీతా మహాలక్ష్మి లు డిమాండ్ చేశారు. శనివారం 9 డిమాండ్లతో కూడిన మెమొరండం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం 2 వేలు, హెల్పర్స్ ప్రమోషన్లలో నిర్దిష్టమైన గైడెన్స్ ఇవ్వాలన్నారు. అన్ని యాప్ లు ఒక్క యాప్ గా చేసి, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆయిల్ కందిపప్పు సరఫరా చేయాలన్నారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకంలో అర్హత కల్పించాలన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీల కేంద్రంలో ఉండాలన్నారు. సాయంత్రం సమయంలో పిల్లలకు స్నాక్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# 24,50,339 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**కాకినాడ జిల్లా డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** నిరుపేదల అనారోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిది సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు,రాచపల్లి,పోతులూరు, కత్తిపూడి,కొంతంగి కొత్తూరు గ్రామాల లబ్ధిదారులకి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 24,50,339 విలువైన చెక్కులను శనివారం పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలో ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం,విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు,గ్రామీణ పరిశ్రమల డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ),నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్,సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్,ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి యాళ్ల జగదీష్,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,నాయకులు బుద్ధరాజు గోపిరాజు,గాబు క ృష?మూర్తి,పంచాది వీరబాబు, అమరాది వెంకటరావు,పోలం చిన్నా, మిరియాల శ్రీను,పోలిశెట్టి శ్రీనివాస్,మదినే దొరబాబు,కంచిబోయిన శ్రీను,సకురు విషు? తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జనసేన నేత బార్లపూడి క్రాంతి

## బాధిత కుటుంబాలకు రూ. 35 వేలు ఆర్థిక సాయం అందజేత



**కాకినాడ జిల్లా డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాలను జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి పరామర్శించారు. సర్వం కోల్పోయిన మూడు బాధిత కుటుంబాలను చూసి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున ముగ్గరికి 30 వేలు,పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి రూ. 5 వేలు మొత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు. పల్లె ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ దిశగా జనసైనికులు చర్యలు చేపట్టాలని బార్లపూడి క్రాంతి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు నివారణ దిశగా చర్యలు చేపట్టే విధంగా చూడాలని,ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా క్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్నీడి సురేష్ కుమార్,బోసు రాజు,ఉలవల నాని,నల్లల రామక ృష? ,బుజ్జి,కర్రి జయబాబు,సత్యంశెట్టి రాజేష్,మాగాపు రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను గంటల్లోనే ట్రేస్ చేసిన బాపట్ల పట్టణ పోలీసులు



## సీసీ కెమెరాలు కీలకంగా - బాధిత ఉపాధ్యాయురాలి ఆనందం వ్యక్తం

**బాపట్ల డిసెంబర్ 5 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** బాపట్ల పట్టణానికి చెందిన ఒక ఉపాధ్యాయురాలు ఆటో ప్రయాణంలో అనుకోకుండా పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ను బాపట్ల పట్టణ పోలీసులు గంటల వ్యవధిలోనే గుర్తించి తిరిగి అందజేశారు. పోలీసుల ఈ త్వరిత స్పందనపై జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సిబ్బందిని అభినందించారు. సమాచారం అందిన వెంటనే చర్యలు ప్రారంభంబాపట్ల మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన ఎన్ఎస్ టీచర్ తూమాటి వరకుమారి గారు 5వ తేదీ శుక్రవారం బాదంపాలు సెంటర్ నుండి ఆటోలో ప్రయాణించి పాత కరెంట్ ఆఫీస్ వద్ద దిగి విధులకు వెళ్లారు. అనంతరం హ్యాండ్ బ్యాగ్ కనిపించకపోవడంతో 6వ తేదీ ఉదయం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ ఆర్. రాంబాబు సూచనలతో ట్రాఫిక్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మూర్తి సీసీ కెమెరాలు పరిశీలించి, సంబంధిత ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్ను సంప్రదించి విచారణ జరపగా, హ్యాండ్ బ్యాగ్ను స్వాధీనం చేసుకుని బాధితురాలికి తిరిగి అందజేశారు. తన విలువైన పత్రాలు, కార్డులు, ఇంటి తాళాలు ఉన్న బ్యాగ్ తిరిగి దొరకడంతో ఉపాధ్యాయురాలు పోలీసుల స్పందనపై క ృతజ్ఞత వ్యక్తం చేశారు. తక్షణ స్పందనతో కేసును పరిష్కరించిన పట్టణ సీఐ రాంబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ అభినందించారు. ప్రజల భద్రత, ఆస్తి రక్షణలో భాగంగా ఇటువంటి సేవలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు.

# సర్వే నివేదికలపై సమావేశం..

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో తాహిర్ హుస్సేన్



**చాగలమర్రి , డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది నిర్వహించే సర్వే నివేదికలపై శనివారం ఎంపీడీవో సమావేశ భవనంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చిన్నపిల్లల ఆధార్ నమోదు, కౌసల్యం, వాట్సప్, గవర్నెన్స్ , తల్లికి వందనం బయోమెట్రిక్ అప్డేట్ తదితర ఈకేవైసీలపై చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. దళిత సంఘాలు.



నినాదాలు చేస్తున్న దళిత నాయకులు..

**చాగలమర్రి డిసెంబర్ 6( ప్రజా జ్యోతి న్యూస్ ) :** దళిత బహుజన ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని దళిత నాయకులు కమటం నాగేష్, కొత్తమాసి దేవదాసు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కేరళ ఆసుపత్రి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమాసి సాగర్, సింహం రత్నమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న కసాపురం ఆలయ హుండీ లెక్కింపు

గుంతకల్లు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): మండలంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో డిసెంబర్ 9 మంగళవారం రోజున శ్రీ స్వామి వారి హుండీల సొమ్ము లెక్కిస్తున్నట్లు కార్యనిర్వహణా ధికారి తెలిపారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడు

-రాజ్యాంగ రచనలు ద్వారా అన్ని వర్గాలకు ఆయన చేసిన మేలులు మరువలేనివి.

-పత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



కాకినాడ జిల్లా కిర్లంపూడి

ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి కావడంమే కాకుండా, గొప్ప దార్శనికుడని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సి పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, కాపుల వీధి ఏనుగువీధి రామాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలే కాకుండా, దేశంలో అన్ని వర్గాల మేలులు పొందాయాంటే ఆయన రచించిన రాజ్యాంగం చలువే అన్నారు. భావితరాలు ఆయన అడుగుజాడల్లో నడవడమే కాకుండా, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు, బిసి నాయకులు,ఎస్సీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వెరైటీ డిజైన్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కర్నూలు షో రూమ్ లో




**కర్నూలు ప్రతినిధి డిసెంబరు 06 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** ులబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ఆభరణాలు భారతీయ మహిళలకు నచ్చే విధంగా బంగారం రత్నాభరణాలు నూతన వెరైటీ డిజైన్లతో కర్నూలు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో అందుబాటులో ఉన్నాయని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం కస్టమర్స్ మహతి .డాక్టర్ నిత్య. తెలిపారు. కర్నూల్ పట్టణంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ఆర్టి స్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ను కస్టమర్లచే ప్రారంభించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా వచ్చిన కష్టమర్లు మహతి .డాక్టర్ నిత్య మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం నిర్వాహకులు సుంకన్న మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయలకు అనుగుణంగా ఆభరణాలు తయారు చేశామన్నారు. డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 14 వరకు ప్రదర్శన నిర్వహించబడుతుందని తెలిపారు. బంగారు రత్నాభరణాలు అన్ కట్ ఆభరణాలు పై తరుగు చార్జీలపై 30 శాతం వరకు తగ్గింపు.. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు ఉంటుందని ఈ అవకాశం జనవరి 18 వరకు ఉంటుందని తెలిపారు. సదా అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కస్టమర్స్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఘన నివాళులు



**తాళ్లపూడి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్ :** గజ్జరం గ్రామ సర్పంచ్ డా. గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్ర పటానికి పూలమాల లతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమం లో సర్పంచ్ తో పాటుగా సెక్రటరీ డీఎస్పీ శ్రీనివాస్, విఆర్ఓ ప్రవీణ్, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పారిశుధ్య కార్మికులు పలువురు అంబేద్కర్ కి నివాళు లర్పించారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా జరుపుకున్న మాజీ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు డిసెంబర్ 06(ప్రజా జ్యోతి ):**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ఆదేశాల ప్రకారం,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు. శిల్పా ఎస్టేట్‌లోని బుట్టా రేణుక కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం, అంబేద్కర్ విగ్రహం వరకు విశాల బైక్ ర్యాలీ రూపంలో కొనసాగింది. అనంతరం అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకొని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్య నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్రను స్మరించుకుంటూ ఆయన బోధనలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గమే దేశానికి పునాది అని పేర్కొన్నారు. ఈ సందరరేగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరువ చేసిందని పేర్కొన్నారు. ఇది అంబేద్కర్ గారి సమానత్వ ద ృక్పథానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న విద్యా సాధికారత దిశగా గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన జగనన్న విద్యా దీవెన “జగనన్న వసతి దీవెన”, “నాడు%--%నేడు పాఠశాలల అభివ ృద్ధి కార్యక్రమం” వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తును వెలుగులోనికి తీసుకొస్తున్నాయని నాయకులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం అంబేద్కర్ చూపిన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అభినంది ంచారు.
మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన “చేయూత” వంటి పథకాలు, సొంత ఆదాయ మార్గాలను పెంచేందుకు స్వయం సహాయక సంఘాలకు సరళమైన రుణాల అందుబాటు, మహిళలకు గౌరవం%--%అవకాశాలు కల్పించే సంక్షేమ కార్యక్రమాలు అన్ని అంబేద్కర్ ఆశయా లను ముందుకు తీసుకెళు ్తున్నాయని వ్యాఖ్యానించారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఉచిత గ ృహాలు కేటాయించడం, జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు గ ృహసౌభాగ్యం అందించారని నాయకులు ప్రశంసించారు. ఇది అంబేద్కర్ గారి సామాజిక పునర్నిర్మాణ సిద్ధాంతాల అమలుకు ఉత్తమ ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే అనేక వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డులు, సంస్థలు ఏర్పాటు చేసి ఆ వర్గాలకు విడిగా నిధులు కేటాయించడం, విద్య%--%ఉద్యోగార్థ అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివ నీలకంఠ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండలాల నాయకులు, కార్యకర్తలు,పార్టీ వివిధ విభాగాల మరియు అనుబంధ విభాగాల, ఎస్సీ,ఎస్టీ,బీసీ విభాగాల నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పితామహుడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



**కర్నూలు ప్రతినిధి డిసెంబరు 06 ( ప్రజా జ్యోతి న్యూస్ )**
భారత రాజ్యాంగ (నిర్మాత) పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు గారు అంబేద్కర్ గారి సేవలను కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమం సందరరేగా సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారత రాజ్యాంగాన్ని నిర్మించి, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల తలరాతలు మార్చారని అట్టడుగు వర్గాల నుంచి వచ్చి అత్యున్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు సమాజంలో స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని కొనియాడారు. అంబేద్కర్ గారు న్యాయ, ఆర్థిక, రాజకీయ, సంఘ సంస్కర్తగా, అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, ప్రపంచ మేధావులలో అగ్రగన్యుడని భారత దేశ పునర్నిర్మాణ ద ృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన అస్తమించని మేధా సూరుడని బిఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటమునకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్థానిక పాత బస్టాండు నందలి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యన్ సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, డాక్టర్ సుభాన్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, జాన్ సదానందం, రామాంజనేయులు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, ఆసిఫ్ అలీ ఖాన్, రంగస్వామి,సలీం మొదలగువారు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి..

**కంబదూరు డిసెంబర్:6(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల



కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద , రాజ్యంగ రూపశిల్పి అయిన అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని , దళిత,గిరి జనులతో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి కలసి పూలమాల వేసి ఘన నివాళులను శనివారం అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో కెల్ల అతి పెద్ద రాజ్యాంగం లిఖించి, రాజ్యాంగం మేరకు ప్రజాస్వామ్య దేశాల్లో పాలన కొనసాగిస్తున్నామంటే అది అంబేద్కర్ రాజ్యాంగ బిక్ష అని అన్నారు. మన దేశ రాజ్యాంగాన్ని ఇతర దేశాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. ఆ మహానుభావుడి ఆశయాల సాధన దిశగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని , దళిత,గిరిజన,అణగారిన ,బడుగు,బలహీన వర్గాలకు చెందిన ప్రజలను అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరిచి ముందుకు తీసుకెళ్లాలన్న క ృత నిశ్చయం తో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచ్ శ్రీరాములు, లింగా సురేంద్ర, మాజీ వైస్ సర్పంచ్ షఫీ, ఓబగానిపల్లి సుబ్బరాయుడు, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రఫీ, ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు, డిష్ సీన నరశింహ మూర్తి ,తదితరులు పాల్గొని నివాళులను అర్పించారు.

# మంగళగిరి టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ సమావేశం

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

గుంటూరు డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్న సందరరేగా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ భద్రతా ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. వీవీఐపీ మార్గాలు, ట్రాఫిక్, పార్కింగ్ వ్యవస్థలను పరిశీలించిన ఎస్పీ, ప్రజలకు అసౌకర్యం లేకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే వారందరిని పూర్తిస్థాయి`నిఖీ అనంతరం మాత్రమే అనుమతించాలని భద్రతా విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారఅదనపు ఎస్పీ రవి కుమార్, డీఎస్పీలు మురళీ క ృష?, శ్రీనివాసులు, సీఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com